# లక్ష్మాపూర్‌లో అక్రమ వెంచర్ కూల్చివేత

**-అనుమతి లేకుండా ఏర్పాటు చేశారన్న ఫిర్యాదుతో చర్యలు : ఇన్‌చార్జి టిపిఓ**

**శామీర్‌పేట, సెప్టెంబరు 10, ప్రభాతవార్త**

లక్ష్మాపూర్ గ్రామంలో ఓ వ్యవసాయ భూమిలో అనుమతులు లేకుండ అక్రమ వెంఛర్ ఏర్పాటు చేశారన్న సమాచారంతో మూడుచింతలపల్లి మున్సిపల్ ఇన్‌చార్జి టిపిఓ దేవేందర్‌రావు, సిబ్బందితో కలిసి వెళ్లి ట్రాక్టర్ డోజర్‌తో ప్లాట్ల,రోడ్ల హద్దురాళ్లను,ఫ్రీకాస్ట్‌వాల్‌ను కూల్చివేశారు. గురువారం మూడుచింతలపల్లి మున్సిపల్ పరిధిలోని లక్ష్మాపూర్ గ్రామంలో అనుమతి లేకుండా అక్రమంగా వెంఛర్ చేస్తున్నారన్న ఫిర్యాదులు రావటంతో సందర్శించి అక్రమ వెంఛర్ ఏర్పాటును అడ్డుకుని హద్దు రాళ్లను. ఫ్రీకాస్ట్‌లను ట్రాక్టర్ డోజర్ సహాయంతో కూల్చివేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జి టిపిఓ దేవేందర్‌రావు మాట్లాడుతూ అనుమతి లేకుండ నిబంధనలకు విరుద్ధంగా వ్యవసాయ భూమిలో అక్రమంగా వెంఛర్ చేస్తే సహించేది లేదని, అక్రమంగా ప్లాట్లను,రోడ్లను ఏర్పాటు చేసి హద్దు రాళ్ల ఏర్పాటు చేశారని వాటిని కూల్చివేసినట్లు తెలిపారు. ఎవరైనా నిబంధనలను అతిక్రమిస్తే చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. దీనిలో ఆయనతో పాటు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



లక్ష్మాపూర్‌లో అనుమతి లేకుండ వెంఛర్ అక్రమంగా ఏర్పాటు చేయటంతో ప్లాట్ల రాళ్లను ట్రాక్టర్ డోజర్‌తో తొలగించిన మున్సిపల్ అధికారుల,సిబ్బంది దృశ్యం

రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త



# అడుగంటుతున్న భూగర్భ జలాలు

**-జిల్లాలో ఏడాదిలో 3.59 మీటర్ల మేర తగ్గిన నీటి మట్టాలు**

**-కడ్తాల్‌లో అత్యధికంగా 9.61 మీటర్ల పతనం**

**-వర్షపాతం సాధారణానికి చేరువలో ఉన్నా పరిస్థితి ఆందోళనకరం**

**రంగారెడ్డి అర్బన్, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త:-**

జిల్లాలో భూగర్భ జలాలు క్రమంగా అడుగంటుతున్నాయి. గత ఏడాది ఆగస్టుతో పోలిస్తే ఈ ఏడాది ఆగస్టులో జిల్లాలో సగటు భూగర్భ జల మట్టం 3.59 మీటర్ల మేర దిగువకు పడిపోయింది. భూగర్భ జలాధికారి మాధవరావు తెలిపిన వివరాల మేరకు 2025 ఆగస్టులో జిల్లాలో సగటు భూగర్భ జల మట్టం 7.43 మీటర్ల లోతులో ఉండగా, 2026 ఆగస్టులో అది 11.02 మీటర్లకు చేరింది. దీంతో ఏడాది వ్యవధిలో భూగర్భ జల మట్టం గణనీయంగా తగ్గినట్లు అధికారులు వెల్లడించారు.జిల్లాలో వర్షాలు కురుస్తున్నప్పటికీ భూగర్భ జలాలపై ఒత్తిడి కొనసాగుతోంది. ఆగస్టు నెలలో సాధారణ వర్షపాతం 395.6 మి.మీ. కాగా, వాస్తవంగా 384.2 మి.మీ. వర్షపాతం నమోదైంది. సాధారణ వర్షపాతంతో పోలిస్తే కేవలం 2.9 శాతం లోటు మాత్రమే ఉంది. అయినప్పటికీ గత ఏడాదితో పోలిస్తే భూగర్భ జల మట్టాలు గణనీయంగా దిగజారడం ఆందోళన కలిగిస్తోంది.

**జూలైతో పోలిస్తే 1.81 మీటర్ల పెరుగుదల.....**

అయితే జూలై నెలతో పోల్చినప్పుడు ఆగస్టులో భూగర్భ జలాల్లో కొంత మెరుగుదల కనిపించింది. జూలై 2026లో జిల్లాలో సగటు భూగర్భ జల మట్టం 12.83 మీటర్ల లోతులో ఉండగా, ఆగస్టులో 11.02 మీటర్లకు చేరింది. అంటే నెల వ్యవధిలో సగటున 1.81 మీటర్ల మేర నీటి మట్టం పైకి వచ్చింది. వర్షాల కారణంగా ఈ మేరకు రీచార్జి జరిగినప్పటికీ, గత ఏడాది ఆగస్టు స్థాయితో పోలిస్తే ఇంకా 3.59 మీటర్ల వెనుకబడి ఉంది.



**కడ్తాల్‌లో అత్యధిక పతనం.....**

మండలాల వారీగా పరిశీలిస్తే కడ్తాల్‌లో భూగర్భ జలాల పరిస్థితి అత్యంత ఆందోళనకరంగా ఉంది. 2025 ఆగస్టులో 9.30 మీటర్ల లోతులో ఉన్న నీటి మట్టం ఈ ఏడాది ఆగస్టులో 18.91 మీటర్లకు చేరింది. అంటే ఏకంగా 9.61 మీటర్ల మేర దిగువకు వెళ్లింది. అదేవిధంగా చేవెళ్లలో 7.78 మీటర్లు, సరూర్‌నగర్‌లో 6.96 మీటర్లు, ఆమంగల్‌లో 5.91 మీటర్లు, హయత్‌నగర్‌లో 5.61 మీటర్లు చొప్పున భూగర్భ జల మట్టాలు తగ్గాయి. అబ్దుల్లాపూర్‌మెట్‌లో 5.09 మీటర్లు, మొయినాబాద్‌లో 4.91 మీటర్లు, షాబాద్‌లో 4.79 మీటర్లు, రాజేంద్రనగర్‌లో 4.77 మీటర్ల మేర పతనం నమోదైంది.

**20 మీటర్లకు చేరువలో ఇబ్రహీంపట్నం.....**

ఈ ఏడాది ఆగస్టులో జిల్లాలో అత్యంత లోతైన భూగర్భ జల మట్టం ఇబ్రహీంపట్నంలో 19.87 మీటర్లు నమోదైంది. కడ్తాల్‌లో 18.91 మీటర్లు, సరూర్‌నగర్‌లో 15.94 మీటర్లు, శంకర్‌పల్లిలో 14.06 మీటర్లు, హయత్‌నగర్‌లో 13.09 మీటర్ల లోతులో నీరు ఉన్నట్లు గణాంకాలు వెల్లడిస్తున్నాయి.

**మూడు మండలాల్లో మాత్రమే ఊరట....**

గత ఏడాదితో పోలిస్తే ఎక్కువ మండలాల్లో నీటి మట్టాలు దిగజారగా, మంచాల్, తలకొండపల్లి, యాచారం మండలాల్లో మాత్రం కొంత మెరుగుదల నమోదైంది. మంచాల్‌లో 3.84 మీటర్లు, తలకొండపల్లిలో 1.56 మీటర్లు, యాచారంలో 0.54 మీటర్ల మేర నీటి మట్టం పైకి వచ్చింది.

**రీచార్జిపై దృష్టి అవసరం.....**

వర్షపాతం సాధారణ స్థాయికి దగ్గరగా ఉన్నప్పటికీ భూగర్భ జలాల్లో ఆశించిన స్థాయిలో పెరుగుదల లేకపోవడం పలు అంశాలను సూచిస్తోంది. పెరుగుతున్న పట్టణీకరణ, బోర్‌వెల్ల ద్వారా భూగర్భ జలాల వినియోగం, వర్షపు నీరు భూమిలోకి ఇంకే అవకాశాలు తగ్గడం వంటి కారణాలు కూడా నీటి మట్టాలపై ప్రభావం చూపుతున్నాయి.భూగర్భ జలాధికారి మాధవరావు తెలిపిన వివరాల మేరకు, వర్షపు నీటిని సమర్థంగా ఒడిసిపట్టడం, రీచార్జి చర్యలను విస్తృతం చేయడం, చెరువులు,కుంటలను పరిరక్షించడం ద్వారా భూగర్భ జలాలను పెంపొందించాల్సిన అవసరం ఉంది. ప్రస్తుత గణాంకాలు భవిష్యత్తులో నీటి భద్రతపై ముందస్తు చర్యలు తీసుకోవాల్సిన అవసరాన్ని స్పష్టం చేస్తున్నాయి. మొత్తంగా గత ఏడాది ఆగస్టులో 7.43 మీటర్లుగా ఉన్న జిల్లా సగటు భూగర్భ జల మట్టం ఈ ఏడాది 11.02 మీటర్లకు చేరడం రంగారెడ్డి జిల్లాలో భూగర్భ జలాల పరిస్థితి ఎంతమేర దిగజారిందో తెలియజేస్తోంది.

## అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి రుణ సదుపాయం అందాలి : కలెక్టర్ నారాయణరెడ్డి




సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

**రంగారెడ్డి అర్బన్ సెప్టెంబర్ 10,ప్రభాతవార్త:-**ప్రభుత్వ సంక్షేమ పథకాలు, సంస్థాగత రుణాలు అర్హులైన లబ్ధిదారులకు సకాలంలో అందేలా అధికారులు, బ్యాంకర్లు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అన్నారు.జిల్లా ప్రధాన బ్యాంకు అధికారి సుశీల్ కుమార్ కె.పి. ఆధ్వర్యంలో 2026-27 ఆర్థిక సంవత్సరపు మొదటి త్రైమాసికానికి సంబంధించిన జిల్లా సంప్రదింపుల కమిటీ సమావేశం కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా అధికారులు, బ్యాంకర్లు, జాతీయ వ్యవసాయ మరియు గ్రామీణాభివృద్ధి బ్యాంకు, భారతీయ రిజర్వు బ్యాంకు ప్రతినిధులు హాజరయ్యారు.ఈ సందర్భంగాకలెక్టర్ మాట్లాడుతూ, స్వయం సహాయక సంఘాల సభ్యులు, గ్రామీణ ప్రాంత ప్రజలకు ఉపాధి,జీవనోపాధి అవకాశాలు మెరుగుపడేలా ఇప్పటికే అమలులో ఉన్న సూక్ష్మ,చిన్న,మధ్యతరహా పరిశ్రమల పథకాలను సమన్వయం చేస్తూ సమ్మిళిత పథకాన్ని రూపొందించాలని జిల్లా ప్రధాన బ్యాంకు అధికారి, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారులను ఆదేశించారు.పేద, వెనుకబడిన వర్గాలకు చెందిన అర్హులైన విద్యార్థులకు ఉన్నత విద్యకు అవకాశం కల్పించేందుకు విద్యా రుణాల మంజూరుపై బ్యాంకర్లు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. అర్హులైన ప్రతిలబ్ధిదారుడికి బ్యాంకింగ్ సేవలు, రుణ సదుపాయాలు అందేలా బ్యాంకర్లు చొరవ చూపాలని తెలిపారు.కలెక్టర్ సూచించిన కార్యక్రమాల అమలుకు అన్ని బ్యాంకులు పూర్తి సహకారం అందించాలని జిల్లా ప్రధాన బ్యాంకు అధికారి సుశీల్ కుమార్ కె.పి. కోరారు. సంస్థాగత రుణాలు సరైన, అర్హులైన లబ్ధిదారులకు చేరేలా సమన్వయంతో పనిచేయాలని సూచించారు.జాతీయ వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి బ్యాంకు, భారతీయ రిజర్వు బ్యాంకు ప్రతినిధులు ఆర్థిక సమ్మిళితం, వెనుకబడిన వర్గాలకు రుణ సదుపాయాల విస్తరణ, రుణాల పంపిణీ వ్యవస్థను మరింత బలోపేతం చేయడంపై తమ సూచనలు, అభిప్రాయాలను వెల్లడించారు.జిల్లా సమగ్ర అభివృద్ధి, ఆర్థిక సాధికారత, సమ్మిళిత వృద్ధి సాధనకు అన్ని శాఖలు, బ్యాంకులు, సంబంధిత సంస్థలు సమన్వయంతో పనిచేయాలని సమావేశంలో పిలుపునిచ్చారు.

## శామీర్‌పేట పెద్ద చెరువును సందర్శించిన కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి

**శామీర్‌పేట, సెప్టెంబరు 10, ప్రభాతవార్త**

వినాయక నిమజ్జన ఏర్పాట్ల సందర్భంగా శామీర్‌పేట పెద్ద చెరువును మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పోరేషన్ కమిషనర్ టి.వినయ్‌కృష్ణారెడ్డి (ఐఏఎస్) సందర్శించి పరిశీలించారు. గురువారం సాయంత్రం గణేశ్ నిమజ్జన కార్యక్రమాల ఏర్పాట్లను సురక్షితంగా, సజావుగా పర్యావరణహితంగా నిర్వహించేందుకు తగు చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు ఆయన సూచించారు. సంబంధిత డిప్యూటీ కమిషనర్‌తో కలిసి మల్కాజ్‌గిరి జోన్ పరిధిలోని శామీర్‌పేట పెద్ద చెరువు, కీసర సర్కిల్, సఫిల్‌గూడ చెరువు బేబి పాండ్, బండ చెరువు బేబీ పాండ్, మౌలాలి సర్కిల్ ప్రాంతాల్లో క్షేత్రస్థాయిలో ఆయన పర్యటించి ఏర్పాట్లపై తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ఈఈ, ఏఈ, టౌన్‌ప్లానింగ్, యుబిడి,రామ్‌కీ, ఇపిటిఆర్ఐ, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు. శామీర్‌పేట పెద్ద చెరువు వద్ద భక్తుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను ఆయన ఆదేశించారు. నిమజ్జన సమయంలో ఎలాంటి అత్యవసర పరిస్థితి తలెత్తినా వెంటనే స్పందించేలా అన్ని చెరువుల వద్ద శిక్షణ పొందిన ఈతగాళ్లను అందుబాటులో ఉంచాలని సూచించారు. అవసరమైన క్రేన్లు, వైద్య సదుపాయాలు, సహాయక బృందాలు, ట్రాఫిక్ సైన్‌బోర్డులను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. చెరువు పరిసరాల్లో పేరుక పోయిన మట్టి పూడికను, ఇతర మలినాలను తొలగించి సమగ్ర పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని, నిమజ్జన ప్రాంతాన్ని పరిశుభ్రంగా నిర్వహించాలని కమిషన్ సూచించారు. రోడ్లను, కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లను, సమర్ధవంతమైన ట్రాఫిక్ నిర్వాహణ చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



శామీర్‌పేట పెద్ద చెరువును సందర్శించి వినాయక నిమజ్జనాల కోసం ఏర్పాట్లు చేయటాన్ని పరిశీలించిన మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పోరేషన్ కమిషనర్ టి.వినయ్‌కృష్ణారెడ్డి,సంబంధిత అధికారుల దృశ్యం

## గణేష్ ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

**-జిల్లా కలెక్టర్ దీపక్ తివారి**

**వికారాబాద్, ప్రభాతవార్త:**

జిల్లాలో వినాయక చవితి పండుగను భక్తి శ్రద్ధలతో,ప్రశాంత వాతావరణంలో గణేష్ ఉత్సవాలను జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. గురువారం కలెక్టర్ కార్యాలయం వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు గణేష్ నవరాత్రి ఉత్సవ ఏర్పాట్ల పై జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, అదనపు కలెక్టర్ వెంకటాచారి, అడిషనల్ ఎస్‌పి లతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఈ నెల 14న వినాయక చవితి పండుగ సందర్భంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని, భక్తులకు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా ఏర్పాట్లు చేయాలని అన్నారు. వినాయకుల నిమజ్జనానికి అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని, నిమజ్జనానికి అవసరమైన రూట్ మ్యాపులు సిద్ధం చేసుకోవాలని, అవసరమైన రూట్లలో రోడ్ల మరమ్మత్తు పనులు పూర్తి చేయాలని తెలిపారు. వినాయక చవితి నిమజ్జనానికి చెరువుల వద్ద వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి ఫస్ట్ ఎయిడ్ కిట్లను మెడికల్ ఆఫీసర్, సిబ్బందితో బృందాలను ఏర్పాటు చేసిఅందుబాటులో ఉంచాలన్నారు. వినాయక నిమజ్జన స్థలాల వద్ద భారీ క్రేన్లను ఏర్పాటు చేయాలన్నారు. నిమజ్జనం సాయంత్రం వేళ జరుగుతున్నందున నిరంతరాయంగా విద్యుత్ సరఫరా ఉండేలా, విద్యుత్ వైర్ లను సరి చేయాలనీ విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. వినాయక నిమజ్జన సమయంలో విద్యుత్ తీగల సమస్య ఉత్పన్నం కాకుండా ముందస్తు చర్యలు తీసుకొని అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. విద్యుత్ శాఖ అధికారులు నిరంతరం విద్యుత్ సరఫరా చేస్తూ ప్రతి చెరువు దగ్గర విద్యుత్ సిబ్బందిని అందుబాటులో ఉండేలా చూడాలన్నారు.విద్యుత్ శాఖ అధికారుల సహకారంతో మండపాలకు విద్యుత్ కనెక్షన్ తీసుకోవాలని, గణేష్ నవరాత్రులు మొదలుకొని నిమర్జనం పూర్తయ్యే వరకు అగ్నిమాపక శాఖ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. మండపాలలో అనుకోకుండా అగ్ని ప్రమాదాలు జరిగితే ఎలాంటి నివారణ చర్యలు తీసుకోవాలి అనే వాటి మీద అవగాహన కలిగి ఉండాలన్నారు. చెరువుల దగ్గర బారికేడ్స్ ఏర్పాటు చేయడంతో పాటు గజ ఈ తగాళ్ల ను అందుబాటులో ఉంచాలన్నారు. ఉత్సవ కమిటీ సభ్యులు గత సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా ఘనంగా పండగ వాతావరణంలో జరుపుకునేందుకు సహాయ సహకారాలు అందివ్వాలని తెలిపారు. జిల్లా ఎస్పీ స్నేహమెహ్రా మాట్లాడుతూ, జిల్లాలో గణేష్ నిమజ్జనం రోజు ఎట్టి పరిస్థితుల్లో డి జే కు అనుమతి లేదని,ప్రశాంత వాతావరణం లో పండుగ జరుపుకోవాలని తెలిపారు. ఉత్సవ కమిటీ, పోలీస్ వారితో సమన్వయ సమావేశం ఏర్పాటు చేసుకోవాలన్నారు. గణేష్ పండుగను శాంతియుతంగా జరుపుకునేందుకు విగ్రహాన్ని పెట్టుకునే ప్రతి ఒక్కరు గణేష్ వివరాలను ఆన్లైన్లో నమోదు చేసుకునే విధంగా ఉత్సవ కమిటీ సభ్యులు చూడాలని అన్నారు. ఆన్లైన్లో నమోదు చేసిన వివరాలు బట్టి పోలీసు బందోబస్తు ఏర్పాట్లు పటిష్టంగా చేయడం జరుగుతుందన్నారు. రాత్రి సమయంలో మండపాల వద్ద వాలంటీర్లు ఉండే విధంగా ఏర్పాటు చేసుకోవాలన్నారు. గణేష్ మండపాలు రోడ్లను బ్లాక్ చేసి పెట్టడం వల్ల ప్రజలకు ఇబ్బందులు కలుగుతాయని, రోడ్డుకు ఇరువైపులా మండపాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఉత్సవ కమిటీ హిందూ పద్ధతి ప్రకారం గణేష్ ఉత్సవాలకు భజన కార్యక్రమాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. గణేష్ నిమజ్జనం ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేయడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు.ఈ సమావేశంలో అడిషనల్ ఎస్‌పి రాజేష్ మినా, ట్రైని కలెక్టర్ సచిన్ బస్వరాజ్ గుటూరు, డీఆర్ఓ స్వర్ణలత, వికారాబాద్, తాండూర్, పరిగి, కొడంగల్ ఉత్సవ కమిటీల సభ్యులు, జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, పాల్గొన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ దీపక్ తివారి

## స్కూటీపై వెళ్తున్న విద్యార్థులను ఢీకొట్టిన డీసీఎం

**- విద్యార్థి దుర్మరణం..ఇద్దరికి గాయాలు**

**తాండూరు, సెప్టెంబరు 10, ప్రభాతవార్త :**

పాఠశాల నుండి విద్యార్థులు స్కూటీపై ఇంటికి తిరిగి వెళ్తుండగా ఓ డీసీఎం మృత్యు రూపంలో దూసుకువచ్చింది. స్కూటీని బలంగా ఢీకొట్టడంతో స్కూటీపై ఉన్న ఓ విద్యార్థి దుర్మరణం చెందగా.. మరో ఇద్దరు విద్యార్థులు గాయాలపాలయ్యారు. ఈ సంఘటన గురువారం తాండూరు మండలం అంతారం గ్రామ సమీపంలో చోటుచేసుకుంది. ఇందుకు సంబంధించి స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. తాండూరు పట్టణం ఎన్‌టీఆర్ కాలనీకి చెందిన వడ్డే శేఖర్ (6వ తరగతి), గోవర్ధన్ (9వ తరగతి) గోట్లపల్లి గ్రామ సమీపంలో మోడల్ స్కూల్‌లో చదువుతున్నారు. అదే ప్రాంతానికి చెందిన సాత్విక్(15) తాండూరు పట్టణంలోని ప్రభుత్వ నెంబర్ 1 పాఠశాలలో పదో తరగతి చదువుతున్నాడు. అయితే, గురువారం సాయంత్రం సాత్విక్ గొట్లపల్లి సమీపంలోని మోడల్ స్కూల్ నుంచి శేఖర్, గోవర్ధన్‌లను స్కూటీపై ఇంటికి తీసుకువస్తున్నాడు. తాండూరు మండలం అంతారం గ్రామ సమీపంలోని బైపాస్ రోడ్డు వద్దకు రాగానే ఎదురుగా వస్తున్న డీసీఎం స్కూటీని బలంగా ఢీకొట్టింది. ఈ క్రమంలో స్కూటీని నడిపిస్తున్న సాత్విక్ తల నుజ్జునుజ్జయి అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. మిగతా ఇద్దరు విద్యార్థులకు తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు కుటుంబీకులకు సమాచారం అందించారు. విద్యార్థులను చికిత్స నిమిత్తం జిల్లా ఆసుపత్రికి తరలించారు. సాత్విక్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మార్చురీకి తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## 24 గంటల్లో చోరీ కేసు ఛేదించిన పోలీసులు

**-రూ.20 వేల విలువైన సెంట్రింగ్ సామగ్రి స్వాధీనం.. నిందితుడి అరెస్ట్**

**శంషాబాద్ సెప్టెంబరు 10, ప్రభాతవార్త :**

శంషాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన సాధారణ దొంగతనం కేసును పోలీసులు కేవలం 24 గంటల్లో ఛేదించారు.కేసులో షాహీన్ నగర్, బార్కాస్‌కు చెందిన షేక్ సోహైల్ (26)ను అరెస్ట్ చేసి, మేకల బండ తండాలో చోరీకి గురైన సెంట్రింగ్ సామగ్రి, ఐరన్ కట్టింగ్ మెషిన్, ఐరన్ డాగ్స్, సుత్తులు తదితర వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న ఆస్తి విలువ సుమారు రూ.20 వేలుగా పోలీసులు తెలిపారు.ఈ నెల 8న నిర్మాణ స్థలంలో ఉంచిన సామగ్రి, 9న కనిపించకపోవడంతో బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసిన పోలీసులు సిసిటిఎన్‌ఎస్‌తో పాటు ఇతర సాంకేతిక ఆధారాలను పరిశీలించి నిందితుడిని గుర్తించారు. అనంతరం అతడిని అరెస్ట్ చేసి చోరీ సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిపై గతంలోనూ పలు కేసులు ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు.అరెస్ట్ అనంత రం నిందితుడిని న్యాయస్థానంలో హాజరుపరచగా న్యాయ రిమాండ్‌కు తరలించారు. కేసును వేగంగా ఛేదించిన పోలీస్ బృందాన్ని ఫ్యూచర్ సిటీ ఏసీపీ అభినందించారు.



పోలీసుల అదుపులో నిందితుడు

## నిర్దవెల్లిలో ఘనంగా బోనాలు

**భక్తిశ్రద్ధలతో మైసమ్మకు ప్రత్యేక పూజలు..బోనాలతో తరలివచ్చిన మహిళలు**



**కేశంపేట,సెప్టెంబరు 10,ప్రభాతవార్త:**

కేశంపేట మండల పరిధిలోని నిర్దవెల్లి గ్రామంలో గురువారం ఏడు మోట్ల మైసమ్మ బోనాల పండుగను గ్రామస్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని మహిళలు సంప్రదాయబద్ధంగా బోనాలను అలంకరించి, నెత్తిన ఎత్తుకు ఊరేగింపుగా తరలివచ్చారు. డప్పుల దరువులు, భక్తిగీతాలు, అమ్మవారి నామస్మరణతో గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. బోనాల సందర్భంగా మహిళలు సంప్రదాయ దుస్తుల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. చిన్నారులు, యువత, గ్రామ పెద్దలు, మహిళలు అధికంగా సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ పరిసరాల్లో భక్తుల రద్దీ కనిపించింది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చేదురువల్లి భాస్కర్ గౌడ్, ఉపసర్పంచ్ సఫూర అమేర్ వార్డు సభ్యులు నాగరాజు, చంద్రయ్య ,చెన్నయ్య, రమేష్ నాయక్, రిజ్వాన బేగం మోహిజ్, మంజుల జంగేశ్,వెంకటమ్మ మల్లయ్య, మాజీ సర్పంచ్ జంగయ్య, మాజీ ఎంపీటీసీ వెంకటయ్య నాయకులు దిద్దెల జంగయ్య, బదుక మల్లయ్య, ముత్యాలు,ఖాజ , బొడ మల్లేష్, రాజేందర్, శివ గ్రామ పెద్దలు,యువకులు, మహిళాలు తదితరులు పాల్గొన్నారు.

**12న జరిగే జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి**

**..జీనోమ్‌వ్యాలీ పోలీస్ ఇన్స్‌పెక్టర్ గురువయ్యగౌడ్**

**శామీర్‌పేట, సెప్టెంబరు 10, ప్రభాతవార్త**

ఈ నెల 12వ తేదీన మేడ్చల్ కోర్టు ప్రాంగణంలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నందున కేసులు ఉన్న ఇరు పక్షాల వారు సమ్మతితో రాజీ పడదగిన వారు కేసులను సులభంగా పరిష్కరించుకోవటానికి అవకాశం ఉందని సద్వినియోగం చేసుకోవాలని జీనోమ్‌వ్యాలీ పోలీస్ ఇన్స్‌పెక్టర్ గోపగాని గురువయ్యగౌడ్ సూచించారు. గురువారం ఆయన మాట్లాడుతూ లోక్ అదాలత్ ద్వారా ఇరుపక్షాల సమ్మతి కేసులను పరిష్కరించుకోవచ్చన్నారు. కోర్టుల చుట్టూ తిరగకుండా సమయం, ఖర్చు ఆదా చేసుకుంటూ కేసులను పరిష్కరించుకునేందుకు ఇదీ మంచి అవకాశం ఉందన్నారు. ప్రజలు, కక్షిదారులు సంబంధిత పక్షాల వారు తమ కేసులకు సంబంధిత పక్షాలు తమ కేసులను సంబంధించి జాతీయ లోక్ అదాలత్ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. రాజీపడదగిన ఇరుపక్షాలు పరస్పర అంగీకారంతో ముందుకు వచ్చి సమస్యలను సామరస్య పూర్వకంగా పరిష్కరించుకోవాలని లోక్ అదాలత్ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సిఐ గోపగాని గురువయ్యగౌడ్ కక్షిదారులను కోరారు.

## రెవెన్యూ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

**-జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డికి విన్నవించిన ట్రెసా ప్రతినిధులు**



జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డిని కలిసి రెవెన్యూ ఉద్యోగుల సమస్యలను వివరించిన తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ సర్వీసెస్ అసోసియేషన్ (ట్రెసా) రాష్ట్ర అధ్యక్షుడు కె.గౌతమ్‌కుమార్

**చేవెళ్ల, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త**

రంగారెడ్డి జిల్లా రెవెన్యూ ఉద్యోగుల సమస్యలను పరిష్కరిచాలని జిల్లా కలెక్టర్ నారాయణ్‌రెడ్డికి నూతనంగా ఎన్నికైన తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ సర్వీసెస్ అసోసియేషన్ (ట్రెసా) రాష్ట్ర అధ్యక్షుడు కె.గౌతమ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి ఎల్.రమణ్‌రెడ్డిలు విన్నవించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ సర్వీసెస్ అసోసియేషన్ (ట్రెసా) రాష్ట్ర అధ్యక్షుడు కె.గౌతమ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి ఎల్.రమణ్‌రెడ్డిలు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ సర్వీసెస్ అసోసియేషన్ (ట్రెసా) రాష్ట్ర అధ్యక్షుడు కె.గౌతమ్‌కుమార్ మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యలు, వాటి పరిష్కారానికి తీసుకోవాలన్నారు. దీర్ఘకాలంలో పెండింగ్‌లో ఉన్న ఉద్యోగుల సమస్యలను గుర్తించి పరిష్కార మార్గాలను చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల ఆర్డీవో పార్థసింహారెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు నాగమణి, ఆర్గనైసింగ్ సెక్రటరీ బొమ్మ రాములు, సంయుక్త కార్యదర్శులు బోయిని కృష్ణయ్య, వాణి రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,జిల్లా అధ్యక్షులు జనార్ధన్,తహసీల్దార్లు ఎండీ ఆన్వర్,నాగయ్య, టి.సైదులు,డిప్యూటీ తహసీల్దార్లు కొత్త జంగయ్య, ప్రియాంక, ట్రెసా కార్యవర్గ సభ్యులు సరిత,విక్రమ్ రెడ్డి,పాండు,నవీన్,శ్రీనయ్య, సురేష్, నవీన్, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు

## మట్టి గణపతిని పూజిద్దాం .. పర్యావరణాన్ని పరిరక్షిద్దాం

**-కలెక్టర్ నారాయణరెడ్డి**



మట్టి విగ్రహాలను పంపిణీ చేస్తున్న కలెక్టర్

**రంగారెడ్డిఅర్బన్, సెప్టెంబరు 10,ప్రభాతవార్త:-**పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఈ వినాయక చవితికి ప్రతి ఒక్కరూ మట్టి వినాయక విగ్రహాలను పూజించాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి పిలుపునిచ్చారు.గురువారం కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో సమీకృత జిల్లా కార్యాలయాల భవనంలో మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మట్టి గణపతిని పూజిద్దాం-పర్యావరణాన్ని పరిరక్షిద్దాం అనే సందేశాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించాలని సూచించారు.ప్లాస్టర్ ఆఫ్ పారిస్, రసాయనాలతో తయారు చేసిన వినాయక విగ్రహాల వినియోగాన్ని తగ్గించి, మట్టితో తయారు చేసిన గణనాథులను పూజించేలా ప్రజలను ప్రోత్సహించాలని అధికారులను ఆదేశించారు. మట్టి వినాయకులను పూజించడం ద్వారా పర్యావరణ కాలుష్యాన్ని నివారించడంతో పాటు మన సంస్కృతి, సంప్రదాయాలను కూడా పరిరక్షించవచ్చని కలెక్టర్ పేర్కొన్నారు. వినాయక నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, పరస్పర సమన్వయంతో ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని జిల్లా ప్రజలకు కలెక్టర్ సూచించారు.

## తప్పిపోయిన బాలుడిని క్షేమంగా తల్లిదండ్రులకు అప్పగింత




**అత్తాపూర్ సెప్టెంబర్ 10, ప్రభాతవార్త**

అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో తప్పిపోయిన ఏడాది వయసున్న బాలుడిని పోలీసులు చాకచక్యంగా గుర్తించి క్షేమంగా తల్లిదండ్రులకు అప్పగించారు.సిఐ సీతయ్య వివరాల ప్రకారం... అత్తాపూర్‌కు చెందిన ఎం. ఖుర్మొద్దీన్, సఫూరా బేగం తమ ఏడాది వయసున్న కుమారుడు కనిపించడం లేదని గురువారం అత్తాపూర్ పోలీసులకు ఫిర్యాదు చేశారని వెంటనే పోలీస్ అధికారులు పెట్రోల్ మొబైల్ సిబ్బందిని అప్రమత్తం చేసి బాలుడి ఆచూకీ కోసం గాలింపు చేపట్టాలని ఆదేశించారు. సిబ్బంది కృష్ణ,ఎస్. శేఖర్, సమీప ప్రాంతాల్లో విస్తృతంగా తనిఖీలు చేపట్టి, కొద్ది సమయంలోనే బాలుడిని గుర్తించారు.బాలుడిని సురక్షితంగా తల్లిదండ్రుల వద్దకు చేర్చడంతో కుటుంబ సభ్యులు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు. తప్పిపోయిన బాలుడిని తక్షణమే గుర్తించి సురక్షితంగా కుటుంబానికి అప్పగించిన అత్తాపూర్ పోలీసుల చర్యలను పలువురు అభినందించారు.

## భూభారతి సర్వేకు రైతులు సహకరించాలి

**పిరంపల్లి గ్రామంలో భూభారతి సర్వేలో పాల్గొన్న అధికారులు**




**కుల్కచర్ల, సెప్టెంబరు10 ప్రభాతవార్త:**

భూభారతి సర్వేను అధికారులు పకడ్బందీగా నిర్వహిస్తున్న నేపథ్యంలో రైతులు సర్వే ప్రక్రియకు పూర్తి సహకారం అందించాలని పీసీఎస్ చైర్మన్ భీమ్ రెడ్డి కోరారు. పిరంపల్లి గ్రామంలో జరుగుతున్న భూభారతి సర్వే సదస్సు కార్యక్రమంలో అధికారులతో పాల్గొన్నారు.ఈ సందర్భంగా భీమ్ రెడ్డి మాట్లాడుతూ భూములకు సంబంధించిన వివరాలు, హద్దులు, రికార్డులను పక్కాగా నమోదు చేసేందుకు భూభారతి సర్వే ఎంతో కీలకమన్నారు. రైతులు తమ భూములకు సంబంధించిన పత్రాలు, వివరాలను సిద్ధంగా ఉంచుకుని సర్వే సిబ్బందికి సహకరించాలని సూచించారు.భూముల విషయంలో భవిష్యత్‌లో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా పారదర్శకంగా భూ వివరాలను నమోదు చేయడమే సర్వే ప్రధాన ఉద్దేశమని తెలిపారు. రైతులందరూ సర్వే ప్రక్రియను సద్వినియోగం చేసుకోవాలని భీమ్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ పురుషోత్తం, మార్కెట్ కమిటీ చైర్మన్ ఆంజనేయులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గోపాల్ నాయక్, సర్పంచ్ గడ్డం వెంకటయ్య, బొట్టే నాయక్ తండ సర్పంచ్ సంతోష్ నాయక్, రాంపూర్ సర్పంచ్ తిరుపతయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ భరత్ కుమార్ రెడ్డి, గ్రామ నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి



**కుల్కచర్ల, సెప్టెంబరు10 ప్రభాతవార్త:**

కుల్కచర్ల మండల కేంద్రంలోని రజక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేష్ ఆధ్వర్యంలో వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ భీమిరెడ్డి, ఏఎంసీ చైర్మన్ ఆంజనేయులు పాల్గొని చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ సాయుధ పోరాటంలో చాకలి ఐలమ్మ చూపిన ధైర్యసాహసాలు, పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శమని అన్నారు. భూమి కోసం, పేదల హక్కుల కోసం ఆమె చేసిన పోరాటాన్ని ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని పేర్కొన్నారు.కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ వారు వాళ్ళ అంజయ్య, బిజెపి మండల అధ్యక్షులు గుడాల వెంకటేష్, ఉప సర్పంచ్ విజయ్ కుమార్ , డాక్టర్ జానకిరామ్ చౌహన్, సోషల్ మీడియా కన్వీనర్ కొమ్ము శ్రీనివాస్, వినోద్ కుమార్ మహిపాల్ స్థానిక నాయకులు, ప్రజలు, పాల్గొన్నారు.

## విద్యుత్తు మౌలిక వసతులు పెంపొందిస్తున్నాం



**అత్తాపూర్ సెప్టెంబర్ 10, ప్రభాతవార్త**

విద్యుత్ వినియోగదారులు ఇబ్బందులకు గురికాకుండా డిమాండ్కు అనుగుణంగా మౌలిక సదుపాయాలు పెంపొందిస్తున్నామని టీజీఎస్పీడీసీఎల్ డైరెక్టర్ (ఆపరేషన్) నరసింహులు అన్నారు. గురువారం రాజేంద్రనగర్ డివిజన్ పరిధిలోని కాటేదాన్ విద్యుత్ సెక్షన్ పరిధిలో సబ్ స్టేషన్ పవర్ ట్రాన్స్ఫార్మర్1 12.5 ఎంవిఏ నుండి 16 ఎంవిఏ పిటిఆర్ ను డైరెక్టర్ ఆపరేషన్ నరసింహులు, ఆర్ఆర్ జోన్ చీఫ్ ఇంజనీర్ ఎల్ గోపయ్య, రాజేంద్రనగర్ విద్యుత్ సర్కిల్ ఎస్ ఇ రవి ప్రసాద్, రాజేంద్రనగర్ డిఇపి రత్నాకర్ రావుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ వినియోగదారులు క్షేత్రస్థాయిలో ఇబ్బందుల గురికాకుండా ఎప్పటికప్పుడు అధికారులు పరిశీలించి అభివృద్ధి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో గగన్ పహాడ్ సబ్ డివిజన్ ఏడిఈ ఈశ్వర్ ప్రసాద్, అసిస్టెంట్ ఇంజనీర్ ప్రవీణ్ పాల్గొన్నారు.

### అంబేద్కర్ వర్సిటీ పీహెచ్‌డీ ప్రవేశ దరఖాస్తులకు ఆహ్వానం

**జూబ్లీహిల్స్, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:**

డా.బి.ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ 2025-26 విద్యా సంవత్సరానికి పీహెచ్‌డీ ప్రోగ్రామ్‌లలో ప్రవేశాల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు విశ్వవిద్యాలయ అధికారులు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఇంగ్లీష్, తెలుగు, కెమిస్ట్రీ, ఎకనామిక్స్, హిస్టరీ, సోషియాలజీ విభాగాల్లో ప్రవేశ పరీక్షను కంప్యూటర్ ఆధారంగా నిర్వహిస్తామన్నారు. యూజీసీ/సఈఎస్ఐఆర్‌జేఆర్ ఎఫ్/ఎన్ఈటి /ఎస్ఎల్ఈటీ/ఎస్ఈటీలో అర్హత సాధించిన అభ్యర్థులు ఆన్‌లైన్ దరఖాస్తు ఫారాన్ని సమర్పించి, నిర్దేశిత రుసుము చెల్లించి నేరుగా ఇంటర్వ్యూకు హాజరు కావాలని సూచించారు. పీహెచ్‌డీ ప్రవేశ పరీక్షకు సంబంధిత రిజిస్ట్రేషన్ యూనివర్సిటీ పోర్టల్ లో పూర్తి చేసి నిర్దేశిత రుసుము చెల్లించాలని సూచించారు. ప్రవేశ పరీక్ష హైదరాబాద్‌లో మాత్రమే నిర్వహించనున్నట్లు వెల్లడించారు. రిజిస్ట్రేషన్ చివరి తేదీ అక్టోబర్ 6, మరిన్ని వివరాలకు విశ్వవిద్యాలయ ఫోన్ నెంబర్లలో 04023544741 / 23680411 / 414/274/240 సంప్రదించాలని సూచించారు.



బోయిన్‌పల్లిలో చాకలి ఐలమ్మకు నివాళులర్పిస్తున్న జక్కుల మహేశ్వర్ రెడ్డి



ప్రగతినగర్ సుందరయ్య భవన్‌లో సీపీఎం బాచుపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న దృశ్యం



చాకలి ఐలమ్మ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.అంజన్‌కుమార్ యాదవ్



వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా నల్లవాగు దోభీఘాట్‌లోని ఆమె విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న సీనియర్ కాంగ్రెస్ నేత కె.శ్యామ్‌రావు ముదిరాజ్, పెంటయ్య (బిఎస్ఎన్ఎల్), మల్లేష్, వెంకటేష్ తదితరులు.



జవహనగర్ చౌరస్తాలో చాకలి ఐలమ్మ విగ్రహానికి నివాళులర్పిస్తున్న మాజీ కార్పొరేటర్ దేదిప్యా విజయ్‌కుమార్.



పర్వత్‌నగర్ చౌరస్తాలో చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఉద్యమకారుడు మొగలి రాజు.



బండ్లగూడ కాళీమందిర్ కార్మికుల అడ్డాలో చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలను జరుపుకుంటున్న దృశ్యం

## చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి తరతరాలకు ఆదర్శం

## నిజాం వ్యతిరేక ఉద్యమ పోరాటయోధుడు కాళోజీ : నందిని సిధారెడ్డి

**రవీంద్రభారతి, సెప్టెంబరు 10 ప్రభాతవార్త :** కాళోజీ నిజాం వ్యతిరేక పోరాటంలో గొప్ప పోరాటయోధుడుగా నిలబడ్డారని ప్రముఖకవి, తెలంగాణ రాష్ట్ర సాహిత్య అకాడమీ తొలి అధ్యక్షుడు డా. నందిని సిధారెడ్డి అన్నారు. నల్గొండలో పోలీసు అండను దౌర్జన్యాన్ని ఖండిస్తూ వాటిని పోషించుట ఎన్నాళ్ళని ఎలుగెత్తి ప్రశ్నించారని గుర్తు చేశారు. నిజాంకు వ్యతిరేకంగా వరంగల్‌లో ఉంటూ కవిత్వం వ్రాస్తే ఆయన పుట్టి పెరిగిన నేల వరంగల్ నుండి బహిష్కృతం చేశారని, నన్ను బహిష్కరించడం దమ్ముంటే వరంగల్ వచ్చి మాట్లాడమని తొడకొట్టి ఎదురించి మహావీరుడు నారాయణరావు అన్నారు.

సమైక్య భారతి, కిన్నెర ఆర్ట్ థియేటర్స్, అమరజీవి పొట్టి శ్రీరాములు స్మృతి సమితి సంయుక్త ఆధ్వర్యంలో నాం పల్లి సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయంలోని నందమూరి తారక రామారావు కళామందిరంలో జరిగిన పద్మవిభూషణ్ కాళోజీ నారాయణరావు జయంతి వేడుక లకు ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రముఖ కవి, తెలంగాణ రాష్ట్ర సాహిత్య అకాడమీ తొలి అధ్యక్షుడు డా. నందిని సిధారెడ్డి విశిష్ట అతిథులు కసిరెడ్డి వెంకటరెడ్డి, పి.త్రివి క్రమరావు, చైతన్యరాజు, పి.విజయలక్ష్మి పండిట్, రాఘవరావు, మద్దాళి రఘురామ్, పి.బడేసాబ్, కోయి కోటేశ్వరరావు, రాధాకుసుమ, పవన్‌కుమార్, ప్రభాకర్, పి.కన్నయ్య తదితరులతో కలిసి జ్యోతిప్రకాసనంచేసి కాళోజీ నారా యణరావు చిత్రపటానికి పూలమాల వేసి ఘనని వాళులర్పించి ప్రసంగించారు.

## ఆంధ్ర ప్రాథమిక ఉన్నత పాఠశాలను పరిరక్షిస్తాం : మధుసూదనాచారి



సిరికొండ మధుసూదనాచారికి వినతిపత్రాన్ని అందజేస్తున్న జేఏసీ కన్వీనర్ నైషధం సత్యనారాయణ మూర్తి

**చిక్కడపల్లి సెప్టెంబర్ 10, ప్రభాతవార్త :** బాగ్ లింగంపల్లిలోని చారిత్రాత్మక ఆంధ్ర ప్రాథమిక ఉన్నత పాఠశాల మనుగడను కాపాడుకునేందుకు పూర్తి స్థాయిలో మద్దతు ఇస్తానని శాసనమండలి ప్రతిపక్షనేత సిరికొండ మధుసూదనాచారి హామీ ఇచ్చారు. గురువారం చిక్కడపల్లి త్యాగరాయగానసభ వద్ద సిరికొండ మధుసూదనాచారిని స్కూల్ పరిరక్షణ కమిటీ జేఏసీ కన్వీనర్ నైషధం సత్యనారాయణ మూర్తి నేతృత్వంతో ప్రతినిధి బృందం కలిసింది. పాఠశాల పరిరక్షణకు సంబంధించి జేఏసీ ప్రతినిధులు ఆయనను కలిసి వినతిపత్రం సమర్పించారు. పేద విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పుతున్న ఈ పాఠశాలను తప్పకుండా పరిరక్షించుకుందామని స్పష్టం చేశారు. పాఠశాల కాపాడుకునేందుకు స్థానికులు, కమిటీ సభ్యులు చేపడుతున్న పోరాటంలో తాను కూడా కలిసి వస్తానని హామీ ఇచ్చారు. సమస్య తీవ్రతను, పాఠశాల ప్రాధాన్యతను శాసనమండలి (కౌన్సిల్) వేదికగా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి, నిరుపేద విద్యార్థుల చదువులకు నిలయమైన ఈ పాఠశాల నిలబడేలా తగిన చర్యల కోసం కృషి చేస్తానని ఆయన ఆశ్వాసన ఇచ్చినట్లు సత్యనారాయణ మూర్తి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు ఎన్. రాధాకృష్ణమూర్తి, రాజు, సాయి కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలి

**-నిర్వాహకులకు ఏసిపి శ్రీనివాస్ కీలక సూచనలు**

**అత్తాపూర్ సెప్టెంబరు 9,ప్రభాతవార్త :**




గణేష్ ఉత్సవాలను శాంతియుతంగా, ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా నిర్వహించుకోవాలని ఏసిపి శ్రీనివాస్ పేర్కొన్నారు.గురువారం రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గణేష్ మండపాల నిర్వాహకులతో పోలీసులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఉత్సవాల నిర్వహణలో పోలీసుల సూచనలు, నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని నిర్వాహకులకు సూచించారు. గణేష్ మండపాల వద్ద భద్రతా చర్యలు చేపట్టడంతో పాటు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, విద్యుత్ షార్ట్‌సర్క్యూట్‌లు, అగ్ని ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఊరేగింపుల సమయంలో ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా పోలీసులతో సమన్వయం చేసుకోవాలన్నారు. డీజేలు, సౌండ్ సిస్టమ్‌ల వినియోగంలో నిర్దేశిత నిబంధనలు పాటించాలని స్పష్టం చేశారు.భక్తులు, నిర్వాహకులు పరస్పరం సహకరించుకుంటూ గణేష్ ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని కోరారు.అనంతరం సిఐ వెంకటేష్ మాట్లాడుతూ...గణేష్ విగ్రహ ప్రతిష్ఠ, మండపాల ఏర్పాటు, ఊరేగింపులకు సంబంధిత శాఖల నుంచి ముందస్తు అనుమతులు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వం, పోలీసుల నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, అధిక శబ్దంతో ప్రజలకు ఇబ్బంది కలిగించకూడదన్నారు. శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులు తీసుకునే చర్యలకు నిర్వాహకులు, భక్తులు పూర్తిగా సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది.మండప నిర్వాహకులు,ఉత్సవ సమితి సభ్యులు పాల్గొన్నారు.

### మట్టి గణపతులను పూజించి పర్యావరణం కాపాడుకుందాం : డి.సి.లక్ష్మారెడ్డి



మట్టి గణపతులను పంపిణీ చేస్తున్న డి.సి.లక్ష్మారెడ్డి తదితరులు.

**నార్సింగి, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త :**

మట్టి గణపతులను పూజించి పర్యావరణంను కాపాడుకుందామని నార్సింగి డిప్యూటీ కమీషనర్ లక్ష్మారెడ్డి పిలుపునిచ్చారు. గురువారం నార్సింగి సర్కిల్ కార్యాలయం ఆవరణలో 1200.మట్టి విగ్రహాలను ప్రజలకు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ చెరువులు, కుంటలలో సహజసిద్ధంగా లభించే నల్లమట్టితో తయారు చేసిన గణపతులను నవరాత్రులు భక్తి,శ్రద్ధలతో పూజించి తిరిగి జలాశయాలలో నిమజ్జనం చేయడం వలన పర్యావరణంకు ఎలాంటి ముప్పు ఉండదన్నారు. రసాయనాలతో తయారు చేసిన ప్రతిమలను పూజించి, జలాశయాలలో నిమజ్జనం చేస్తే ఆ నీరు కలుషితం అయ్యి అక్కడుండే జలచరాలు నశించే ప్రమాదం ఉందన్నారు. ఏటేటా ప్రజలలో మట్టి గణపతులను పూజించే అలవాటు పెరుగుతుండడం శుభపరిణామమన్నారు. నార్సింగి సర్కిల్ పరిధిలోని ప్రజలు మట్టి గణపతులు కావాలంటే మేము ఉచితంగా అందించే ఏర్పాట్లు చేస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఏఎంసిలు శ్రీధర్, లక్ష్మీకాం త్‌రెడ్డి, టిపిఎస్ రమేష్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ లచ్చీరాం పాల్గొన్నారు.

### రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలని అసెంబ్లీ ముట్టడి

**సైఫాబాద్, సెప్టెంబరు 10 ప్రభాతవార్త:** రాష్ట్రంలోని 16 లక్షల మంది రజకుల సమాగ్రాభివృద్ధి కోసం ఎస్సీ జాబితాలో చేర్చాలని, వీరనారి చాకిలి ఐలమ్మ విగ్రహాన్ని ట్యాంక్‌బండ్‌పైన ఏర్పాటు చేయాలని గురువారం చలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి వచ్చిన అనేక మంది రజకులను పోలీసులు బలవంతంగా అరెస్టు చేశారు. ఈ సందర్భంగా సంఘం జాతీయ అధ్యక్షుడు మొగ్గ అనిల్‌కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం రజక నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, రజకులుకు ఇస్తున్న 250 యూనిట్ల ఉచిత విద్యుత్ బకాయిలను చెల్లించాలని, కోకాపేటలో రజక ఆత్మగౌరవ భవనాన్ని నిర్మించాలని డిమాండ్ చేశారు.

## ప్రతిపక్ష గొంతును అణచివేయడం ప్రమాదకరం

**: బిఆర్ఎస్ నాయకురాలు లిఖిత అమర్‌నాథ్‌గౌడ్**

**హైదరాబాద్, సెప్టెంబరు 10, ప్రభాతవార్త**

ప్రజా సమస్యలు, ఎన్నికల హామీల అమలుపై అసెంబ్లీలో నిలదీస్తే, దానికి తాము సమాధానం చెప్పలేమన్న భయంతోనే కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్ సభ్యులను సస్పెండ్ చేసిందని ఆ పార్టీ నల్లకుంట డివిజన్ సీనియర్ నాయకురాలు లిఖిత అమర్‌నాథ్ గౌడ్ ఆరోపించారు. ప్రజాసమస్యలు, ఎన్నికల హామీల అమలుపై ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్న బీఆర్ఎస్ నాయకులను పోలీసులతో అడ్డుకోవడం, అదుపులోకి తీసుకోవడం, కేసులు నమోదు చేయడం,అసెంబ్లీలో ప్రజల తరపున మాట్లాడే అవకాశాన్ని అడ్డుకోవడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని పేర్కొన్నారు. గురువారం ఆమె మీడియాతో మాట్లాడుతూ శాసనసభవ్యవహారాలు ముగిసే వరకు ప్రతిపక్ష సభ్యులందరినీ సస్పెండ్ చేయడం శోచనీయమన్నారు.సభలో ప్రజా సమస్యలపై చర్చ జరుగకుండా ప్రభుత్వం డైవర్షన్ గేమ్ ఆడిందని ఆమె విమర్శించారు. బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులను శాసనసభకు రానివ్వకుండా అడ్డుకున్నంత మాత్రాన ప్రజాగొంతుకను నొక్కలేరని తెలిపారు. ప్రజాక్షేత్రం లోనే ప్రభుత్వ వైఫల్యాలు, ప్రజావ్యతిరేక విధానాలను ఎండగడ్తామని హెచ్చరించారు. బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులపై ప్రభుత్వం అనుసరిస్తున్న అప్రజాస్వామిక వైఖరిని బీఆర్ఎస్ ఆమె తీవ్రంగా ఖండించారు. ఎన్నికల హామీల అమలుపై ప్రభుత్వాన్ని నిలదీస్తున్న కేటీఆర్, హరీశ్‌రావు సహా పార్టీ ప్రజాప్రతినిధులను పోలీసులతో అడ్డుకోవడం, కేసులు బనాయించడం, అసెంబ్లీలో సస్పెన్షన్లకు పాల్పడటం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని ఆగ్రహం వ్యక్తంచేశారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నివాసం వద్దకు కాంగ్రెస్ కార్యకర్తలు వెళ్లి ఉద్రిక్తతలు సృష్టించడం ఇంతవరకు సబబని ఆమె ప్రశ్నించారు. ఇది రాష్ట్ర రాజకీయ సంస్కృతికి మంచిది కాదని హితవు పలికారు. ప్రభుత్వం ఇప్పటికైనా కక్షసాధింపు చర్యలు మానుకొని ప్రజలకు ఇచ్చిన హామీల అమలుపై దృష్టి సారించాలని లిఖితగౌడ్ డిమాండ్ చేశారు.

## న్యూరో రిహాబిలిటేషన్‌తో తిరిగి సాధారణ జీవితం : సుమితా మహాపాత్రో పానీ

**గచ్చిబౌలి, సెప్టెంబరు 10 ప్రభాతవార్త**

ప్రమాదాలు, వివిధ స్ట్రోక్‌లకు గురై న్యూరో సంబంధిత సమస్యలతో బాధపడుతున్న వారికి న్యూరో రిహాబిలిటేషన్‌తో తిరిగి సాధారణ జీవితం తీసుకురావచ్చని లుపిన్ సంస్థ సీనియర్ ఉపాధ్యక్షురాలు సుమితా మహాపాత్రో పానీ అన్నారు. లుపిన్ సంస్థ నేతృత్వంలో గచ్చిబౌలిలో కొనసాగుతున్న అథర్వ్ ఎబిలిటీ సెంటర్‌లో గురువారం న్యూరో రిహాబిలిటేషన్ మీద ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. అథర్వ్‌లో చికిత్స తీసుకొని సాధారణ ఆరోగ్య స్థితికి వచ్చిన రోగులతో సమావేశం కావడంతో పాటు అథర్వ్ ఎబిలిటీ సెంటర్‌లో ఏర్పాటు చేసిన అధునాత రిహాబిలిటేషన్ సదుపాయాల వివరాలను వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న లుపిన్ ఉపాధ్యక్షురాలు సుమితా మహాపాత్రో పానీ మాట్లాడుతూ 1968లో స్థాపించిన లుపిన్ సంస్థ నేడు 200 దేశాలకు మెడిసిన్స్ ఎగుమతి చేస్తుందన్నారు. భారతీయ ఫార్మా మార్కెట్‌లో 8వ స్థానంతో లుపిన్ తన ప్రత్యేకతను చాటుకుంటుందని తెలిపారు. నేడు ప్రపంచ వ్యాప్తంగా ప్రతి 450 సెకన్లకు ఒకరు చొప్పున స్ట్రోక్‌ల బారిన పడుతున్నారని అన్నారు. చికిత్స అనంతరం 60శాతం మంది అవగాహన లేమితో జీవిత కాలం వైకల్యంతో మిగిలిపోతున్నారని తెలిపారు. పెరాలసిస్, ఆలోచనా లోపం సమస్యలు, శారీరక సమస్యలతో బాధపడుతున్నారన్నారు. ముఖ్యంగా న్యూరో చికిత్స అనంతరం రిహాబిలిటేషన్ కేంద్రానికి వస్తున్న వారు ప్రపంచ వ్యాప్తంగా 50శాతం మంది మాత్రమే ఉండగా, భారత్‌లో కేవలం 5నుంచి 10శాతం మాత్రమేనని అన్నారు. న్యూరో చికిత్స అనంతరం సరైన న్యూరో రిహాబిలిటేషన్ కొనసాగిస్తే రోగి తిరిగి తన సాధారణ ఆరోగ్య స్థితికి రావచ్చని తెలిపారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని గచ్చిబౌలిలో రెండేళ్ల క్రితం లుపిన్ ఆధ్వర్యంలో ఆథర్వ్ ఎబిలిటీ సెంటర్‌ను ఏర్పాటు చేశామన్నారు. మొత్తం 10వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో అత్యాధునిక




సమావేశంలో వివరాలు వెల్లడిస్తున్న సుమితా మహాపాత్రో పానీ

రోబోటిక్స్, ఖచ్చితమైన థెరపీలతో సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం అథర్వ్ ఎబిలిటీ సెంటర్లు దేశంలో హైదరాబాద్, ముంబయి, ఢిల్లీలలో సేవలు అందిస్తున్నాయని, త్వరలోనే బెంగళూరు, పూనే, కలకత్తా, చెన్నై, నాగపూర్ తదితర నగరాల్లో ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అథర్వ్‌తో ఇప్పటికే 10వేల మందికి చికిత్స అందిచామని, మరో 1.50 లక్షల మందికి రిహాబిలిటేషన్ సెషన్స్ తీసుకున్నామని అన్నారు.అక్వా థెరపిస్ట్, న్యూరో ఫిజిమో థెరపిస్ట్, అక్యుపేషనల్, పీడియాట్రిక్, స్పీచ్ లాంగ్వేజ్ పాథాలజిస్ట్, న్యూరో ఫిజియాలజిస్ట్‌ల సమన్వయంతో రోగి ఆరోగ్యాన్ని అంచనా వేసి అందుకు అనుగుణంగా రిహాబిలిటేషన్ కొనసాగిస్తున్నట్లు తెలిపారు. ప్రమాదాల్లో గాయపడి, వివిధ స్ట్రోక్స్‌తో చావు అంచుల వరకు వెళ్లి వచ్చిన వారు వైకల్యంతో జీవితాంతం మిగిలిపోతున్నారని, అటువంటి వారికి ఎటువంటి చికిత్స అవసరమో గుర్తించి... అందుకు అనుగుణంగా రిహాబిలిటేషన్ కొనసాగిస్తున్నామని అన్నారు. ఎంతోమంది స్ట్రెక్చర్ మీద వచ్చిన వారు నేడు వారి పనులు వారే చేసుకునే సాధారణ జీవితం గడిపే విధంగా మార్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు రోగులు తాము తీసుకున్న చికిత్స, సెంటర్‌లో అందిన సదుపాయాల మీద తమ అనుభవాలను పంచుకున్నారు.కార్యక్రమంలో అథర్వ్ ఎబిలిటీ హైదరాబాద్ సెంటర్ హెడ్ డాక్టర్ విజయ్ బత్తినతో పాటు డాక్టర్లు, రోగులు పాల్గొన్నారు.

### వైభవంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు : రమేష్ యాదవ్



కార్యక్రమంలో పాల్గొన్న సీనియర్ బిజెపి నాయకులు రమేష్ యాదవ్

**చార్మినార్,సెప్టెంబరు 10 ప్రభాతవార్త :**

లాల్‌దర్వాజ శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయం సమీపంలో అత్యంత వైభవంగా శ్రీ గణేష్ నవరాత్రి ఉత్సవాలను నిర్వహించనున్నామని శ్రీ గణేష్ ఉత్సవ కమిటి వ్యవస్థాపక అధ్యక్షులు,సీనియర్ బిజెపి నాయకులు బి.రమేష్ యాదవ్ అన్నారు.శ్రీ గణేష్ నవరాత్రి ఉత్సవాలు సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజలలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా రమేష్ యాదవ్ మాట్లాడుతూ శ్రీ గణేష్ నవరాత్రి ఉత్సవాలు సందర్భంగా ఎటువంటి ఇబ్బందులు కలగకుండ అధికారులు అన్నిఏర్పాట్లు చేయాలని కోరారు.కార్యక్రమంలో ఉత్సవ కమిటి సభ్యులు మహేష్, సుదర్శన్,రాజుసింగ్,చింటు,తులసీతో పాటు పలువురు పాల్గొన్నారు.

### నకిలీ స్క్రీన్‌షాట్‌తో మోసం..నిందితుడు అరెస్ట్



కేసుకు సంబంధించిన వివరాలను వెల్లడిస్తున్న మీర్‌చౌక్ ఏసిపి శ్యామ్‌సుందర్

**చార్మినార్,సెప్టెంబరు 10 ప్రభాతవార్త :**

ఏటిఎం కేంద్రాలు వద్ద అమాయకులను లక్ష్యంగా చేసుకుని నకిలీ ఆన్‌లైన్ పేమెంట్ స్క్రీన్‌షాట్లు చూపి నగదు కాజేస్తున్న ఓ పాత నేరస్థుడిని మీర్‌చౌక్ పోలీసులు గురువారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.ఈ కేసుకు సంబంధించిన వివరాలను మీర్‌చౌక్ ఏసిపి శ్యామ్‌సుందర్ వెల్లడించారు. జెజెనగర్‌కు చెందినకందుకూరి నవీన్ రాష్ట్ర అసెంబ్లీలో గార్డెనర్‌గా పని చేస్తున్నాడు.ఈ నెల 5వ తేదీ రాత్రి 9-50 గంటల సమయంలో పాతబస్తీ పురానీహవేలీలోని సిటీ సివిల్ కోర్టు వద్ద ఉన్న ఎస్‌బిఐ ఏటిఎం కేంద్రంలో ఇరవై వేలు రూపాయలు డిపాజిట్ చేయటానికి వచ్చాడు.అదే సమయంలో అక్కడ ఉన్న పాతబస్తీ తలాబ్‌కట్ట ప్రాంతానికి చెందిన అబ్దుల్లా ఓబొద్ బిన్ అబ్జత్ అల్ కతూరి అలియాస్ అబ్దుల్లా (25) తకు నగదు చాలా అవసరమని,పది వేల రూపాయల నగదు ఇస్తే ఫోన్ పే ద్వారా బదిలీ చేస్తానని నవీన్‌ను నమ్మించాడు.కాగా నవీన్ తన గూగల్ పే క్యూఆర్ కోడ్‌ను చూపించగా అబ్దుల్లా స్కాన్ చేసి పది వేల రూపాయలు బదిలీ అయినట్లు నకిలీ స్క్రీన్‌షాట్‌ను చూపించాడు.నవీన్ అబ్దుల్లాకు పది వేల రూపాయలు నగదు అందజేశాడు.కాగా కొంత సమయం తర్వాత నవీన్ తన బ్యాంక్ ఖాతాను చూడగా అబ్దుల్ పది వేల రూపాయలు వేయలేదని నిర్ధారణకు వచ్చాడు. బాధితుడు నవీన్ ఫిర్యాదు మేరకు పోలీసులు అబ్దుల్లా బిన్ అబ్జత్ అల్ కతూరి అలియాస్ అబ్దుల్లాను గురువారం అదుపులోకి తీసుకున్నారు.నింధితుడు వద్ద నుంచి నాలుగు వేల రూపాయలతో పాటు సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. నింధితుడు అబ్దుల్లాపై గతంలో సుల్తాన్ బజార్,కాంచన్ బాగ్,చాంద్రాయణగుట్ట పోలీస్ స్టేషన్ల పరిధిలో ఇదే తరహా నేరాలకు పాల్పడినట్లు పోలీసులు తెలిపారు.సమావేశంలో మీర్‌చౌక్ ఇన్‌స్పెక్టర్ కొండల్‌రావు,డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ ఎన్.సైదయ్యచడిటెక్టివ్ సబ్ ఇన్‌స్పెక్టర్ ఎండి ముజ్జబా అలీ ఖాసింలు పాల్గొన్నారు.

### మట్టి వినాయకులను పూజిద్దాం... పర్యావరణం పరిరక్షిద్దాం : ఆరెకపూడి గాంధీ



మట్టి వినాయకులను పంపిణీ చేస్తున్న గాంధీ

**కెపిహెచ్‌బి కాలనీ, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త**

హోప్ ఫౌండేషన్ ఆద్వర్యంలో మట్టి వినాయక ప్రతిమల పంపిణీ అభినందనియమని పిఎసి చైర్మన్ ఆరెక పూడి గాంధీ పేర్కొన్నారు. వినాయకచవితి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని హోప్ ఫౌండేషన్ చైర్మన్ కొండా విజయ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 6,500 మట్టి వినాయకుల ప్రతిమలను వివేకానంద నగర్ చైర్మన్ గాంధీ నివాసంలో ప్రారంభించి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా చైర్మన్ గాంధీ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని, ప్రతి ఒక్కరు తప్పనిసరిగా మట్టి వినాయకులను పూజించాలని, చెరువులను కలుషితం కాకుండా చూడాలని, చెరువులను సంరక్షి ంచుకోవాలని, మొక్కలు పెంచాలని సూచించారు. హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గత 12 సంవత్సరాలుగా నిర్వహిస్తున్న మట్టి విగ్రహాల పంపిణీ కార్యక్రమం చాలా గొప్ప విషయం అని, మట్టి వినాయకుల పంపిణీని చేయడం పట్ల హోప్ ఫౌండేషన్ చైర్మన్ కొండ విజయ్ కుమార్‌ని చైర్మన్ గాంధీ ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా హోప్ ఫౌండేషన్ చైర్మన్ కొండ విజయ్ కుమార్ మాట్లాడుతూ ఈ సంవత్సరం 6,500 మట్టి వినాయకుల పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యుడు బసిరెడ్డి మధూసుధన్ రెడ్డి,సింగదాసరి రాజశేఖర్ పాల్గొన్నారు.

### బీర్ బాటిల్‌తో యువకుడి పై దాడి.. కంటికి తీవ్ర గాయం

**ముగ్గురిపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు**

**ఎల్.బి. నగర్, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త:**

కులం పేరుతో దూషిస్తూ బెదిరింపులకు పాల్పడటంతో పాటు బీర్ బాటిల్ తో దాడి చేసి గాయపరిచిన నాగోలు డివిజన్ కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు చెరుకు చిరంజీవితో పాటు మరో ఇద్దరిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు అయిన సంఘటన నాగోలు పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది . బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం. నాగోలు గ్రామంకు చెందిన ఎం. శ్రవణ్ కుమార్ గత నెల 31 అర్ధరాత్రి సమయంలో అమ్మవారి పలహారం బండి ఊరిగేంపు సందర్భంగా గుడి నుంచి ఇంటికి తిరిగి వచ్చిన ఇంటి గేటుకు తాళం వేస్తుండగా, నాగోలుకు చెందిన చెరుకు చిరంజీవి గౌడ్, చెరుకు శ్రీధర్ గౌడ్, చెరుకు సంతోష్ గౌడ్ మరికొందరితో కలిపి వచ్చి కూలంపేరుతో దూషించి బీర్ సీసాలతో తన వైపు, ఇంటి వైపు విసిరి బెదిరింపులకు పాల్పడ్డారు. ఈ క్రమంలో వీర్ బీపా విసరడంతో శ్రావణ్ కుమార్ కంటి కింది భాగంలో తగిలి తీవ్ర రక్తస్రావం అయింది. బయపడిన వెంటనే ఇంట్లోకి వెళ్లినప్పటికీ, నిందితులు ఇంటి బయట గొడవ చేస్తూ తనను, కుటుంబ సభ్యులను అసభ్య పదజాలంతో దూషించారవి, ఇంట్లో మహిళలు ఉన్నప్పటికీ వారి పట్ల కూడా దురుసుగా ప్రవర్తించారని తెలిపారు. రాత్రి హాస్పిటల్ పోనివ్వకుండా మా ఇంటి వద్ద మద్యం మత్తులో ఉన్న యువకులను అడ్డుపెట్టి బయటకు వస్తే దాడి తేవే విధంగా ప్లాన్ చేశారని తెలిపారు. ఆనంతరం ఈనెల 1 తేదీ నేను కుటుంబ సబ్యులతో హాస్పిటల్ కు వెళ్లి చికిత్స వేయించుకున్నాని తెలిపారు. అదే రోజు నాగోలు పోలీవ్ స్టేషన్లో నాపైన దాడి చేసిన చిరంజీవి గౌడ్, శ్రీధర్ గౌడ్, సంతోష్ గౌడ్ పైన నాగోలు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేయకుండా అలస్యం చేయడంతో మల్కాజిగిరి పోలీస్ కమిషనర్ సుమతి ఏర్యాదు చేయడంతో బుధవారం రాత్రి వారిపై ఎప్పీ, ఎస్టీ అట్రాసిటి శేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. తనకు, తన కుటుంబ సబ్యులకు నిందితుల నుంచి ప్రాణహాని ఉందని, తగిన రక్షణ కల్పించడంతో పాటు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, దాడికి పాల్పడిన వారిపై వెంటనే అరెస్టు చేసి రిమాండ్ చేయాలని శ్రవణ్ కుమార్ పోలీసులను కోరాడు.

## ఫారంపాండ్స్ పనులను పరిశీలించిన ఎంపిడిఓ



ఫారంపాండ్స్ పనులను పరిశీలిస్తున్న ఎంపిడిఓ

**మర్పల్లి, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:**
గురువారం మండలంలోని మల్లికార్జునగిరి, బిల్కల్, తుమ్మలపల్లి గ్రామాల్లో నిర్మిస్తున్న ఫారంపాండ్స్ పనులను ఎంపిడిఓ శాంతమ్మ పరిశీలించారు. బిల్కల్ గ్రామానికి మూడు ఫారంపాండ్స్ మంజూరయ్యాయని, పనులు జరుగుతున్నట్లు ఎపీఓ అంజిరెడ్డి తెలిపారు. మండలానికి 90 ఫారంపాండ్స్ మంజూరయ్యాయని, వాటిలో 44 ఫారంపాండ్స్ పనులు జరుగుతున్నాయని వివరించారు. ఫారంపాండ్స్ పనులతో నీరు వృథాగాపోకుండా భూగర్భజలాలు పెరుగుతాయని వారు తెలిపారు. ఈకార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్లు, కార్యదర్శి రాజేష్, సత్యనారాయణ, బిల్కల్ సర్పంచ్ అనంద్ తదితరులు పాల్గొన్నారు.

## నేలపై దళితులు నడిస్తే మైల పడిందా..?

**-కులవివక్షకు వ్యతిరేకంగా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కర్రోళ్ల సురేందర్ ఆగ్రహం**

**కొత్తూరు, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:**
స్వాతంత్ర్యం వచ్చి ఎనిమిది దశాబ్దాలు కావస్తున్నా దేశంలో కుల వివక్షకు సంబంధించిన ఘటనలు చోటుచేసుకోవడం బాధాకరమని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కర్రోళ్ల సురేందర్ ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం కొత్తూరు మున్సిపాలిటీలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఫామ్ హౌస్ పరిసరాల్లో దళితులు నడిచిన ప్రదేశాన్ని పసుపునీళ్లతో శుద్ధి చేశారనే ఘటనపై ఆయన తీవ్రంగా స్పందించారు. దొర నడిచిన నేలపై దళితులు నడిస్తే ఆ నేల మైలపడిందా..? అంటూ బీఆర్ఎస్ నాయకులను సురేందర్ ప్రశ్నించారు. నేటి ఆధునిక సమాజంలో కూడా దళితులను అంటరాని వారిగా చూసే ధోరణి కొనసాగడం అత్యంత దురదృష్టకరమన్నారు. ఇలాంటి చర్యలు దళితుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా ఉన్నాయని మండిపడ్డారు. దళితులు అన్నిరంగాల్లో అభివృద్ధిసాధిస్తూ సమాజంలో సమాన హక్కులతో ముందుకు సాగుతున్న తరుణంలో ఇలాంటి వివక్షాపూరిత ఘటనలకు పాల్పడటం సరికాదన్నారు. దళితులను అవమానిస్తే ఇక చూస్తూ ఊరుకోం. కుల వివక్షకు వ్యతిరేకంగా ప్రజాస్వామ్య పద్ధతిలో పోరాటం చేస్తాం అని సురేందర్ స్పష్టంచేశారు. ఈఘటనపై బీఆర్ఎస్‌లో ఉన్న దళితనాయకులు, ముఖ్యంగా ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ స్పందించాలని ఆయన డిమాండ్‌చేశారు. దళితుల ఆత్మగౌరవాన్ని కాపాడేందుకు బీఆర్ఎస్‌లోని దళిత నాయకులు తమ వైఖరిని స్పష్టం చేయాలని కోరారు. ఘటనకు బాధ్యులైన వారిపై ప్రభుత్వం సమగ్రవిచారణ జరిపి, చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని సురేందర్ విజ్ఞప్తి చేశారు.

## పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**-సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు ఎర్రోళ్ల జగన్**

**కొత్తూరు, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:**
కాంగ్రెస్‌ప్రభుత్వ హయాంలోనే పేద, సామాన్య ప్రజలకు సంక్షేమపథకాల ద్వారా మేలు జరుగుతోందని సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు ఎర్రోళ్ల జగన్ అన్నారు. గురువారం కొత్తూరు మండలంలోని పెంజర్ల గ్రామంలో లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎర్రోళ్ల జగన్ మాట్లాడుతూ.. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, ప్రజాసేవలను మరింతవేగంగా, పారదర్శకంగా ప్రజలకు చేరవేయడంలో స్మార్ట్ రేషన్ కార్డులు కీలకంగా ఉపయోగపడతాయని అన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. స్మార్ట్ రేషన్‌కార్డులు అందుకోవడంతో లబ్ధిదారులు సంతోషం వ్యక్తంచేశారు. ప్రభుత్వసేవలు మరింత సులభతరం కానున్నాయని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ గౌస్, జీపీఓ దామోదర్, రేషన్ డీలర్ రాజేందర్‌రెడ్డి, గ్రామస్తులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## కక్షసాధింపు చర్యలు మానుకోవాలి

**జిల్లేడు చౌదరిగూడెం, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:**
కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్‌వి కక్షసాధింపు చర్యలను మానుకోవాలని జిల్లేడు చౌదరిగుడా మండల బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి సత్యం ముదిరాజ్ అన్నారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్‌ప్రభుత్వ వైఫల్యాలపై నిలదీసేందుకు సిద్ధమవుతున్న తరుణంలో పోలలీసులు ముదస్తు అరెస్టులు చేయడం సరికాదని అన్నారు. ప్రజా సమస్యలపై, శాంతియుతంగా నిరసన తెలిపే హక్కును కూడా కాలరాస్తూ ముందస్తు అరెస్టు చేస్తారాఅని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, ఆ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికే ముందస్తు అరెస్టులు చేస్తున్నారని అన్నారు. ఇలాంటి ఎన్ని అక్రమ అరెస్టులుచేసినా తమ పోరాటాలు ఆగవని పేర్కొన్నారు.

## కళాశాలను తనిఖీచేసిన జిల్లా ఇంటర్‌బోర్డు అధికారి

**దోమ, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:**
దోమ మండల కేంద్రములోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను గురువారం వికారాబాద్ జిల్లా ఇంటర్‌బోర్డు అధికారి శంకర్ ఆకస్మికంగా తనిఖీచేశారు. కళాశాల తరగతిగదులను, ఆవరణ, గ్రౌండ్‌ను పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భముగ ఆయన మాట్లాడుతూ ఇంటర్‌విద్యా ఎంతో ముఖ్యమైనదని ఈ వయస్సులో విద్యార్థుల ఆలోచనలు అదికంగా ఉంటుందని కాబట్టి వారిలక్ష్యాలకు అనుగుణంగా ప్రనాళికబద్దంగా చదివితే ఉన్నత స్తాయికి ఎదగవచ్చని తెలిపారు. ప్రతిరోజు ప్రణాళిక ప్రకారం అన్నిసబెక్టులను ప్రతిరోజు పూర్తిచేయాలని అన్నారు. క్రమశిక్షణ, పద్ధతి ప్రకారం పనిచేసినటువంటి విద్యార్థులు జీవితంలో ఉన్నతస్తానానికి చేరుకుంటారని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు ప్రతి రోజు కళాశాలకు హజరై గురువులు చెప్పిన పాఠ్యాంశాలు సూచనలు విని కళాశాలకు తల్లితండ్రులకు మంచిపేరు తీసుకురావాలని అన్నారు. కళాశాలలో జరుగుతున్న తరగతుల నిర్వహణ మద్యాహ్నబోజనం, అల్పాహారం, ఇతర వసతులను విద్యార్థులను అడిగితెలుసుకున్నారు. కళాశాలలో ప్రథమ సంవత్సరములో ఉత్తమ మార్కులు సాదించిన మీరా, నిషాద్‌బేగం, చందు, నవనీత, వాసవిని అబినందించారు. ఈ కార్యక్రమములో ఇంచార్జి ప్రిన్సిపల్ రాములు, శ్రీవిద్య, లక్ష్మయ్య, సునీత, మదుసుదన్, శ్రీదర్‌కుమార్, సువర్ణ, చంద్రశేఖర్‌రెడ్డి, శ్రీకాంత్, సానీయాసుల్తానా, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## తెలంగాణ రైతాంగ పోరాటానికి చాకలి ఐలమ్మ స్ఫూర్తి

**-వీరనారి వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు**

**రంగారెడ్డి అర్బన్, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:**
తెలంగాణ రైతాంగ పోరాటంలో వీరవనితగా గుర్తింపు పొందిన చాకలి ఐలమ్మ 41వ వర్ధంతి కార్యక్రమాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ కార్యాలయంలో బీసీవెల్ఫేర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏఓ సునీల్‌తో పాటు వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు. తొలుత జ్యోతి ప్రజ్వలన చేసి, అనంతరం చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సంఘాల నాయకులు మాట్లాడుతూ.. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరీ విముక్తికోసం సాగిన తెలంగాణ సాయుధరైతాంగపోరాటానికి చాకలి ఐలమ్మ స్ఫూర్తిగా నిలిచారని కొనియాడారు. వరంగల్ జిల్లా రాయపర్తి మండలం కృష్ణాపురం గ్రామంలో జన్మించిన ఐలమ్మ చిన్ననాటి నుంచే సామాజిక అసమానతలను ఎదుర్కొంటూ, పేదలు, రైతులు, బడుగు బలహీనవర్గాల హక్కులకోసం ధైర్యంగా పోరాడారని తెలిపారు. దొరలపెత్తనం, భూస్వాములదోపిడీ, వెట్టిచాకిరీకి వ్యతిరేకంగా ఐలమ్మ సాగించిన పోరాటం తెలంగాణచరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు. ఈభూమి నాది, పండించిన పంట నాది తీసుకెళ్లడానికి దొరెవ్వడు. నా ప్రాణం పోయాకే ఈ పంట, భూమి మీకు దక్కుతుంది అంటూ ఆమె చూపిన తెగువ, ధైర్యం నేటితరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. పేద రైతుల పక్షాన నిలిచి, అన్యాయానికి ఎదురు తిరిగిన ఐలమ్మను తెలంగాణ రైతాంగ విప్లవ పోరాటానికి ప్రతీకగా అభివర్ణించారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ అధికారి కేశవ్ రామ్, రజక సంఘం అధ్యక్షుడు ఎం. అజయ్, కౌన్సిలర్ ఆంజనేయులు, బీసీ ఫ్రంట్ చైర్మన్ మల్లేష్ యాదవ్, ఆదిభట్ల మున్సిపల్ చైర్మన్ నిరంజన్ రెడ్డి, బీసీ సంక్షేమ శాఖ సిబ్బంది, వివిధ సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# దళిత గర్జన నిరసన ర్యాలీ

**-పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, జడ్పీ మాజీ చైర్మన్ శరత్‌చంద్రారెడ్డి**
**-కెసిఆర్, కెటిఆర్, హరీశ్‌రావుల దిష్టిబొమ్మలు దగ్ధంచేసిన కాంగ్రెస్‌నేతలు**



కెసిఆర్, కెటిఆర్, హరీశ్‌రావుల దిష్టిబొమ్మలు దగ్ధంచేస్తున్న దృశ్యం

**ఘట్‌కేసర్ రూరల్, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:**
తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌పై బిఆర్ఎస్ ఎమ్మెల్సీలు తాతా మధు, నవీన్‌రెడ్డిలు చేసిన అనుచితవ్యాఖ్యలు సభ్యసమాజం తలవంచుకునేలా ఉన్నాయని, వారుచేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని డిసిసి అధ్యక్షుడు తోటకూర వజ్రేశ్‌యాదవ్, మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డిలు అన్నారు. పోచారం డివిజన్ అధ్యక్షుడు కర్రె రాజేశ్ ఆధ్వర్యంలో గురువారం డివిజన్‌పరిధిలోని ప్రతాపసింగారం చౌరాస్తా నుండి చౌదరిగూడ వెంకటాద్రి టౌన్‌షిప్ వరకు డప్పులతో దళితగర్జన భారీ ఆత్మగౌరవ నిరసనప్రదర్శన నిర్వహించారు. డప్పులతో భారీ నిరసన ర్యాలీ నిర్వహించి కెసిఆర్, కెటిఆర్, హరీశ్‌రావు, తాత మధు, నవీన్‌రెడ్డిల దిష్టిబొమ్మల దగ్ధంచేశారు. అనంతరం బాబా సాహెబ్ అంబేద్కర్, అసెంబ్లీ స్పీకర్ జి.ప్రసాద్ చిత్రపటాలకు కాంగ్రెస్‌శ్రేణులు పాలతో అభిషేకం చేశారు. ఈసందర్భంగా డిసిసి అధ్యక్షుడు మాట్లాడుతూ పదేళ్ళ రాష్ట్రాన్ని పాలించిన బిఆర్ఎస్ నాయకులు రాష్ట్రాన్ని దోచుకుతిన్నారని అన్నారు. వారు పదేళ్లలో చేయని అభివృద్ధిని వెయ్యిరోజుల సిఎం రేవంత్‌రెడ్డి పాలన రాష్ట్రప్రజలు చవిచూశారని అన్నారు. అసెంబ్లీలో అభివృద్ధిపై చర్చకు వస్తే బిఆర్ఎస్ పార్టీకి పుట్టగతులుండవని కెసిఆర్ నాయకత్వంలో ఫాంహౌస్‌లో కుట్ర పన్ని తమ ఇష్టానుసారం మాట్లాడుతున్నారని అన్నారు. వచ్చే రోజుల్లో బిఆర్ఎస్‌పార్టీ రాష్ట్రంలో కనుమరుగుకానున్నదని జోస్యంచెప్పారు. దళిత ఎమ్మెల్యే అగ్రస్థానంలో ఉంటే ఓర్చుకోలేని బిఆర్ఎస్ నాయకులు దళితనాయకులపై మానసికదాడులకు దిగుతున్నారని అన్నారు. డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు కర్రె రాజేశ్ అధ్యక్షతన డప్పులతో నిర్వహించిన దళిత గర్జన ఆత్మగౌరవప్రదర్శన ర్యాలీ భారీగా జరిగింది. కార్యక్రమంలో జిల్లాపరిషత్ మాజీ చైర్మన్ ఎం. శరత్‌చంద్రారెడ్డి, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇ. కృష్ణారెడ్డి, మాజీ వైస్‌ఎంపిపి కర్రె జంగమ్మ, ఘట్‌కేసర్, ఏదులాబాద్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు బొక్క ప్రభాకర్‌రెడ్డి, సామల అమరేందర్, పోచారం డివిజన్ మాజీ అధ్యక్షుడు సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, నాయకులు పాలడుగు అమరేందర్‌రెడ్డి, భోజిరెడ్డి, పసులాది నర్సింగ్‌రావుముదిరాజ్, మెట్టు గణేశ్‌యాదవ్, ఎస్సీ సెల్ డివిజన్‌కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు ఏర్ర మాధవిరాజు, బి.నగేశ్‌గౌడ్, యూత్‌కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కె.వినోద్ కుమార్, ఆలయకమిటీ చైర్మన్ నీరుడి కుమార్, యుగేందర్‌రెడ్డి, బొమ్మగోని శ్రీనివాస్‌గౌడ్, మల్లిఖార్జున్‌రెడ్డి, బిఎన్.రెడ్డి, కర్రె అశోక్, ఎం.సుధాకర్, ఏర్ర రాజు, కొంతం అంజిరెడ్డి, కొంతం శంకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్టులు

**శామీర్‌పేట, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:**
అసెంబ్లీ ముట్టడికి వెళ్లకుండ శామీర్‌పేట మండల బిఆర్ఎస్ నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేశారు. గురువారం శామీర్‌పేట బిఆర్ఎస్ నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేశారు. అసెంబ్లీ ముట్టడికి బిఆర్ఎస్ పిలుపు నివ్వటంతో గులాబి నాయకులు వెళ్లకుండా ముందస్తుగా శామీర్‌పేట పోలీస్ ఇన్స్‌పెక్టర్ కె.నర్సింహ్మారెడ్డి వారిని అరెస్ట్ చేశారు. ప్రభుత్వం ఎన్ని సార్లు అక్రమ అరెస్టులు చేసినా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీస్తూనే ఉంటామని ప్రజల తరపున పోరాటం చేస్తామని బిఆర్ఎస్ నాయకులు స్పష్టం చేశారు. శామీర్‌పేట పోలీస్‌స్టేషన్‌లో ముందస్తుగా అరెస్ట్ అయిన వారిలో శామీర్‌పేట సొసైటీ వైస్‌చైర్మన్ ఎం.ఐలయ్యయాదవ్, మండల బిఆర్ఎస్ నాయకులు వంగ వెంకట్‌రెడ్డి, డి.నవీన్‌ముదిరాజ్, పవన్‌ముదిరాజ్, బి.వెంకటేశలు ఉన్నారు.

## పారిశుద్ధ్య సిబ్బందికి, కార్మికులకు బకాయిలు వేతనాలు చెల్లించాలి

**శామీర్‌పేట, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:**
మూడుచింతలపల్లి మున్సిపల్ పారిశుద్య కార్మికులకు, సిబ్బందికి గత మూడునెలల నుంచి వేతనాలు అందక ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ మున్సిపల్ సిబ్బంది, కార్మికులు ఆందోళన వ్యక్తంచేశారు. గురువారం మూడుచింతలపల్లి మున్సిపల్ కార్యాలయం వద్ద మున్సిపల్ పారిశుద్య, ఇతర సిబ్బంది, కార్మికులు గత మూడు నెలలుగా వేతనాలు అందకపోవటంతో తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ధర్నా చేసి ఆందోళన వ్యక్తంచేశారు. పెండింగ్ వేతనాలు చెల్లించాలని కోరుతూ మున్సిపల్ కమిషనర్ వెంకటగోపాల్‌కు సిఐటియు నాయకులు, కార్మికులు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) ఉపాధ్యక్షులు ఎన్.శ్రీనివాస్ మాట్లాడుతూ కార్మికులు వేతనాలు అందకపోవటంతో ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. పెండింగ్‌లో ఉన్న మూడు నెలల వేతనాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా సిఐటియు సహాయ కార్యదర్శి కె.ఉన్నికృష్ణ, మున్సిపల్ యూనియన్ నాయకులు ప్రశాంత్, బాలయ్య, లక్ష్మయ్య, పలువురు కార్మికులు పాల్గొన్నారు.

## అసెంబ్లీ సమావేశాల వేళ.. బిఆర్ఎస్ నేతల ముందస్తు అరెస్ట్

**-పోలీస్ స్టేషన్ ఎదుట బీఆర్ఎస్ నేతల నిరసన**

**కొత్తూరు, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త:**
అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో చేపట్టిన ‘చలో అసెంబ్లీ కార్యక్రమానికి వెళ్లకుండా బీఆర్ఎస్ నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్ట్‌చేయడంపై ఆ పార్టీ నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. గురువారం ఉదయం మాజీ కౌన్సిలర్ కోస్గి శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ రాజేందర్ గౌడ్, బీఆర్ఎస్ యువ నాయకుడు శివచారిలను పోలీసులు అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ ఎదుట వారు నిరసన వ్యక్తం చేస్తూ మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు ఇచ్చిన హామీలు, ప్రభుత్వ వైఫల్యాలను అసెంబ్లీ వేదికగా ప్రశ్నించేందుకు ప్రతిపక్షాలు, ప్రజాసంఘాలు సిద్ధమవుతున్న సమయంలో నిరసనలను అడ్డుకునేందుకు ముందస్తు అరెస్టులకుపాల్పడటం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని విమర్శించారు. కాంగ్రెస్‌ప్రభుత్వ 1000రోజుల పాలనలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అసెంబ్లీ సమావేశాల సందర్భంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు నిరసన కార్యక్రమాలు చేపడుతున్న వారిని ఎక్కడికక్కడ అడ్డుకోవడం సరికాదన్నారు. ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కును కాలరాయకుండా ప్రభుత్వం వెంటనే అరెస్టుచేసిన వారిని విడుదల చేయాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్‌చేశారు.

## తీన్మార్ మల్లన్నపై చర్యలు తీసుకోవాలి

**ఘట్‌కేసర్, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:**
రెడ్డిజాతిపై, రెడ్లపై అసభ్యకరవ్యాఖ్యలతో దూషించిన ఎమ్మెల్సీ చింతపండు నవీన్ అలియాస్ తీన్మార్ మల్లన్నపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఘట్‌కేసర్ రెడ్డిసంఘం పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈమేరకు ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్‌లో రెడ్డిసంఘం అధ్యక్షులు చందుపట్ల వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో సంఘంసభ్యులు ఎస్ఐ ఎ.శేఖర్‌ను కలిసి ఫిర్యాదు అందజేశారు. తెలంగాణ శాసనమండలి సభ్యులు చింతపండు నవీన్ అలియాస్ తీన్మార్ మల్లన్న న్యూస్, ఎలక్ట్రానిక్, సోషల్ మీడియా వేదికగా మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిని ఉద్దేశించి, రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్‌రెడ్డిని ప్రస్తావిస్తూ రెడ్డి సామాజిక వర్గాన్ని ఉద్దేశించి రెడ్డిలకు జాతి లేదు నీతి లేదు.. అంటూ అభ్యంతరకరమైన అవమానకరమైన వ్యాఖ్యలు చేశాడని తెలిపారు. బాధ్యతాయుతమైన శాసనమండలి సభ్యుడిగా ఉండి ఒక ప్రజాప్రతినిధిగా ఉన్న వ్యక్తి ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సామాజిక వర్గాల మధ్య విభేదాలకు దారితీసే అవకాశం ఉందని పేర్కొన్నారు. సోషల్ మీడియా పోస్టులు, ఇతర ఆధారాలను పరిశీలించి ఈవిషయంపై విచారణ జరిపి ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నపై చట్టపరమైన నిబంధనల ప్రకారం తగిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రెడ్డిసంఘం పిలుపుమేరకు ఘట్‌కేసర్ రెడ్డి సంఘం ఆధ్వర్యంలో ఫిర్యాదుచేసినట్లు తెలిపారు. రెడ్డిసంఘం సలహాదారులు మారం లక్ష్మారెడ్డి, మహిపాల్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, రాంచంద్రారెడ్డి, విష్ణువర్దన్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, దామోదర్‌రెడ్డి, సోమిరెడ్డి, రణధీర్‌రెడ్డి, సుమన్‌రెడ్డి, కరుణాకర్‌రెడ్డి, కమల్‌రెడ్డి, సురేశ్‌రెడ్డిలు పాల్గొన్నారు.

## తెలంగాణ విమోచన దినాన్ని అధికారికంగా నిర్వహించండి

**ఘట్‌కేసర్, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:**
తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 17వ తేదీన అధికారికంగా నిర్వహించాలని కోరుతూ ఘట్‌కేసర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కార్యాలయంలో బిజెపినాయకులు వినతిపత్రం ఇచ్చారు. ఈమేరకు గురువారం డివిజన్ బిజెపిఅధ్యక్షులు కొమ్మిడి మహిపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎంఎంసి సర్కిల్ కార్యాలయంలో ఎమ్‌సీ వెంకటేశ్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా మాజీఉపాధ్యక్షులు కంభం లక్ష్మారెడ్డి, ఉపాధ్యక్షులు పడిగం వీరేశం, ప్రధానకార్యదర్శి మంగు రాధిక, కార్యదర్శి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దళితులు తలచుకుంటే బిఆర్ఎస్ నాయకులకు రాజకీయంగా పుట్టగతులుండవు..

**-మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు, అధికార ప్రతినిధి**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:**
దళితులు తలచుకుంటే బిఆర్ఎస్‌నాయకులకు రాజకీయంగా పుట్టగతులుండవని, మాజీ సిఎం కెసిఆర్ ఫామ్‌హౌజ్‌ను దళితులు ముట్టడిస్తే, దళితులు నేలపై డప్పు, దరువులతో నడిచారని మరుసటిరోజున బిఆర్ఎస్ వారు పసుపు నీళ్లతో శుద్ధి చేస్తారా అని, దళితులు అంటే అంత చులకనా అంటూ, రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్‌పార్టీకి ప్రజలు గుణపాఠం చెప్పటం ఖాయమని మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు వి.మహేశ్‌గౌడ్, బాల్‌రెడ్డి, జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి ఉదండపురం సత్యనారాయణలు స్పష్టంచేశారు. అసెంబ్లీవద్ద దళిత సామాజికవర్గానికి చెందిన దళితబిడ్డ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌పై, తల్లిపై అనుచితవ్యాఖ్యలు చేసిన బిఆర్ఎస్ ఎమ్మెల్సీలు తాత మధు, నవీన్ రెడ్డిలను పదవుల నుంచి వెంటనే బర్తరఫ్ చేయాలని వారు డిమాండ్ చేశారు. గురువారం మేడ్చల్ జిల్లా శామీర్‌పేటలోని ఎన్‌పిజి కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ వద్ద మేడ్చల్ జిల్లా విలేకరుల సమావేశంను జిల్లా కాంగ్రెస్ కమిటీ నాయకులు ప్రెస్‌మీట్‌ను ఏర్పాటుచేశారు. ఈసందర్బంగా మేడ్చల్‌జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు, జిల్లా అధికార ప్రతినిధి, ప్రదాన కార్యదర్శులు మాట్లాడుతూ ప్రతిపక్ష పార్టీ అరాచకాలు పెరిగాయని, అసెంబ్లీవద్ద రౌడీల్లా వ్యవరించారని విమర్శించారు. స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసినందున భేషరతుగా బిఆర్ఎస్ ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ ఎమ్మెల్యేలే బిఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేలను తోసిసి పోలీసులపై నెట్టటం దారుణమని అన్నారు. కెసిఆర్ ఫామ్‌హౌజ్‌నుంచే స్పీకర్‌పై, కాంగ్రెస్ ప్రజాపాలనపై దాడి చేయాలని మాజీ సిఎం, ప్రతిపక్ష నేత కెసిఆర్ పథకం పన్ని బిఆర్ఎస్ ఎమ్మెల్యేలకు, ఎమ్మెల్సీలకు శిక్షణ ఇచ్చారని అదేవిధంగా అసెంబ్లీ వద్ద మూడురోజుల క్రితం గొడవకు దిగారని వారు ఆరోపించారు. బిఆర్ఎస్‌హయాంలోనూ దళితుల నుంచి ఉన్న మాజీ ఉప ముఖ్యమంత్రి తాటికొండ రాజయ్యను పదవి నుంచి తప్పించారని, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను సీట్‌లో నుంచి లేపి పక్కన కూర్చోబెట్టారని దళితులంటే ఎందుకు బిఆర్ఎస్‌కు వివక్ష అని వారు ప్రశ్నించారు. సిఎం రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలనలో దళితులకు పెద్ద పీట వేశారని, స్పీకర్ పదవి, ఉపముఖ్యమంత్రి పదవిని ఇచ్చారని వారు గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని, సంక్షేమ పథకాల అమలును చూసి ఓర్వలేకనే వెయ్యిరోజుల పాలన విజయోత్సవాలను దెబ్బతీయటానికి బిఆర్ఎస్ కుట్రలు పన్నినట్లు, రాజకీయంగా ఎదగాలంటే బిఆర్ఎస్‌లో ఉన్న దళిత నాయకులు బయటకు రావాలని కాంగ్రెస్ నాయకులు పిలుపునిచ్చారు. ఈసమావేశంలో వారితోపాటు జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శులు కృష్ణారెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, జిల్లాకార్యదర్శులు నర్సింగ్‌రావు, బి.నవీన్‌రెడ్డి, జిల్లా నాయకులు హరిబాబు, బిపిటి రాజు, తదితరులు పాల్గొన్నారు.

## పారా లీగల్ వలంటీర్ల హక్కులు, బాధ్యతలపై అవగాహన

**-జిల్లా కార్యదర్శి, సీనియర్ సివిల్ న్యాయమూర్తి జస్టిస్ జిఎస్ఎల్ ప్రియాంక**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:**
న్యాయ సేవాధికార సంస్థ చట్టం ఉద్దేశం, లక్ష్యాల గురించి పారా లీగల్ వలంటీర్లకు హక్కులు, బాధ్యతలపై మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ న్యాయమూర్తి జస్టిస్ జిఎస్ఎల్ ప్రియాంక అవగాహన కల్పించారు. గురువారం మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కుశాయిగూడలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ వి.బాలభాస్కర్‌రావు ఆదేశాలతో ఆమె పారాలీగల్ వలంటీర్లకు వారి హక్కులు, బాధ్యతల గురించి అవగాహన కల్పించారు. ఈ సేవాధికార సంస్థ నెల వారి కార్యక్రమాల గురించి చర్చించారు. ఈ సమావేశంలో 15మంది పారా లీగల్ వలంటీర్లు పాల్గొన్నారు.

## ఐలమ్మ పోరాటపటిమ స్ఫూర్తిదాయకం

**ఘట్‌కేసర్, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:**
భూమి కోసం, భుక్తి కోసం, పేదల విముక్తి కోసం అలుపెరగని పోరాటం చేసిన వీరనారి చాకలి ఐలమ్మ స్ఫూర్తి మహిళలకు ఆదర్శమని ఎదులాబాద్ రజక సంఘం అధ్యక్షులు సింగారం సుక్కయ్య అన్నారు. ఘట్‌కేసర్ సర్కిల్ ఎదులాబాద్‌లోని రజక సంఘంలో గురువారం వీరనారి చాకలి ఐలమ్మ 41వ వర్ధంతిని నిర్వహించారు. ఈసందర్భంగా సంఘంసభ్యులు ఐలమ్మ చిత్రపటానికి పూలమాళ వేసి నివాళులు అర్పించారు. సుక్కయ్య మాట్లాడుతూ స్త్రీలంటే చిన్నచూపు చూసేవారందరికీ చాకలి ఐలమ్మ పోరాటం కనువిప్పు కలిగించిందని, పోలీసులను, దేశ్‌ముఖ్‌లను ఎదిరించి తెలంగాణ సాయుధ పోరాట చరిత్రలో తనపేరును లిఖించుకున్న వీరమాత చాకలి ఐలమ్మ అని కొనియాడారు. ఆమె పోరాటం తర్వాతే నిజాంకు, దేశ్‌ముఖ్‌ల ఆగడాలకు వ్యతిరేకంగా సాయుధ పోరాటం పురుడుపోసుకుందని తెలిపారు. ఈకార్యక్రమంలో రజక సంఘం అధ్యక్షులు సుక్కయ్య, బాలమైసిని నాగేశ్, నడిమింటి సాయిలు, ఎర్రోళ్ల శ్రీనివాస్, ఎర్రోళ్ల సత్తయ్య, ఎర్రోళ్ల మురళీకృష్ణ, ఎర్రోళ్ల సుదర్శన్, బాలమైసిని అశోక్, పిలాయిపల్లి మల్లేశ్, బాచారం బంగారి పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని వసతులు

**ఘట్‌కేసర్, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:**
ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో అన్ని వసతులు కల్పిస్తూ నాణ్యమైన విద్యను అందిస్తున్నారని పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ కంచర్ల వెంకట్‌రెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ సర్కిల్ ఎదులాబాద్ డివిజన్ అవుషాపూర్ మండలపరిషత్ ప్రాథమిక ఉర్దూమీడియం పాఠశాలలో గురువారం విద్యార్థులకు స్కూల్ డ్రెస్‌లు, బెల్టులు పంపిణీ చేశారు. ఉర్దూమీడియం చదువుతున్న విద్యార్థులకు ప్రభుత్వం నుంచి ఎకరూప దుస్తులు సరఫరా కావడంతో ఎస్ఎంసి చైర్మన్ వెంకట్‌రెడ్డి చేతులమీదగా పిల్లలకు అందజేశారు. ఈకార్యక్రమంలో పాఠశాల టీచర్ రిజువానా, అప్సానా పాల్గొన్నారు.

## మహిళలు ఆర్థిక అభివృద్ధి సాధించాలి: డిపిఎం

**మోమిన్‌పేట్, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త:**
పొదుపుసంఘాల్లోని మహిళలు ఆర్థికాభివృద్ధి సాధిస్తే ఆ కుటుంబంతో పాటు ఆ గ్రామంలో కూడా అభివృద్ధి చెందుతుందని డిపిఎం కొమరయ్య అన్నారు. గురువారం మోమిన్‌పేట్ మండలకేంద్రంలోని రైతువేదికలో మండల సమైక్య 21వ, వార్షికోత్సవ మహాసభను మహిళాసమాఖ్య గౌరవ అధ్యక్షులు భాగ్యలక్ష్మి అధ్యక్షతన జరుపుకున్నారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళాసమాఖ్య ఎన్నో విజయాలు సాధించిందని అన్నారు. సమావేశంలో పాలకవర్గం, గ్రామసంఘాల సభ్యులు సీసీలు తదితరులు పాల్గొన్నారు.

## మట్టిగణపతులనే పూజిద్దాం

**ఆమనగల్లు, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:**
పర్యావరణ పరిరక్షణకు ప్రతిఒక్కరూ నడుంబిగించాలని ఆమనగల్లు మున్సిపాలిటీచైర్మన్ నేనావత్ పత్యనాయక్ అన్నారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారుచేసే గణపతిప్రతిమలు కాలుష్యకారకాలకు కారణమవుతున్నాయని, మట్టిగణపతులను పూజించడం వల్ల భూమండలంలో ఎన్నో ప్రయోజనాలు కలిగి ఉంటాయని తెలిపారు. బుధవారం ఆమనగల్లు మున్సిపాలిటీ ఆధ్వర్యంలో కమీషనర్ రాఘవేందర్‌రెడ్డి అధ్యక్షతన కార్యాలయ ఆవరణలో ప్రజలకు మట్టిగణపతుల ప్రతిమలను ఉచితంగా అందజేశారు. కార్యక్రమానికి వైస్‌చైర్మన్ తల్లోజు గీతఆచారి, కౌన్సిలర్‌లతో కలిసి చైర్మన్ పత్య పాల్గొని పంపిణీని ప్రారంభించారు. ఈసందర్బంగా కార్యాలయ సిబ్బందితోపాటు ప్రజలకు ఉచితంగా అందజేశారు. పండుగలను ఆనందోత్సవాలు, ప్రశాంతవాతావరణంలో జరుపుకోవాలని పత్యనాయక్ ఆకాంక్షించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు మొక్తాల వెంకటయ్య, ఎర్రవోలు మహేశ్, పిండి అనూషశ్రీశైలం, నాగిళ్ళ జగన్, ఎంగలి భాగ్యలక్ష్మీరఘు, అనముల రమేశ్ తదితరులు ఉన్నారు.

## అభివృద్ధికి నిధులు ఇవ్వాలని ఎమ్మెల్యేకు వినతి

**తలకొండపల్లి, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:**
తలకొండపల్లి మండల పరిధిలోని చంద్రధన గ్రామ అభివృద్ధికి నిధులు ఇవ్వాలని కోరుతూ గ్రామసర్పంచ్ సొల్లు రంగమ్మ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కి వినతిపత్రం అందించారు. గురువారం నాడు హైదరాబాదులోని ఎమ్మెల్యే స్వగృహంలో కలిసి చంద్రధనగ్రామ అభివృద్ధి కోసం సీసీ రోడ్లు అండర్ డ్రైనేజీ పనులు నల్లచెరువు కల్వర్టు వద్ద బ్రిడ్జి నిర్మాణం తదితర అభివృద్ధిపనులు మంజూరుచేయాలని వినతి పత్రంలో ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సొల్లు రంగమ్మ, నాయకులు సుధాకర్ సుధాకర్ ఉప సర్పంచ్ ఎన్నికల రవీందర్ రెడ్డి గ్రామస్తులు బెగ రైల్వే చెన్నయ్య ముసలి పార్వతమ్మ వెంకటయ్య ఓర్సు రాజు అజయ్ తదితరులు ఉన్నారు.

## ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి

**తలకొండపల్లి, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:**
తలకొండపల్లి మండల కేంద్రంలో గురువారం నాడు తెలంగాణ సాయిధ పోరాట యోధురాలు సాకలి ఐలమ్మ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు కటికల శేఖర్‌యాదవ్ ఆధ్వర్యంలో తలకొండపల్లిలోని చిత్ర ఆమె చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. గట్టుఇప్పలపల్లి గ్రామంలో గ్రామస్తులు ఆమె చిత్రపటానికి కులమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వీరత్వానికి భూమి బుక్తి వెట్టిచాకిరి విముక్తి కోసం నైజాం ధరలతో అలుపెరుగని పోరాటం చేసిన యూదురాలని ఈ సందర్భంగా వారు కొనియాడారు. అనంతరం పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ల సంఘం మండల అధ్యక్షులు కటికల శేఖర్ యాదవ్ మాజీ సర్పంచ్ లలిత జ్యోతయ్య, ఉపసర్పంచ్ కోటీశ్వర్ అనిల్ వెంకటయ్య దశరథం రాములు, గట్టుపల్లిలో సర్పంచ్ చంద్రశేఖర్ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు రేణు రెడ్డి, ఉప సర్పంచ్ అనిత రాజశేఖర్ అశోక్, వెంకటమ్మ ,రాజు జగన్ దేశమన్ రాములు శీను రామచంద్ర తదితరులున్నారు.

## టిజిఐఐసి ఫెన్సింగ్‌కు రక్షణ.. ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

**దుద్యాల్, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:**
మండలపరిధిలోని మల్టీపర్పస్ ఇండస్ట్రియల్ పార్కు పరిధిలో టీజీఐఐసీ ఏర్పాటుచేసిన ఫెన్సింగ్‌కు ఎలాంటి నష్టంకలగకుండా పోలీసులు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కొడంగల్ సీఐ చంద్రశేఖర్‌రెడ్డి, దుద్యాల్ ఎస్సై శ్రీశైలంతో పాటు సిబ్బంది గురువారం ఫుట్ పెట్రోలింగ్ నిర్వహించారు. ఫెన్సింగ్‌ను ధ్వంసంచేయడం, అనుమతి లేకుండా లోపలికి ప్రవేశించడం చట్టవిరుద్ధమని, ఇలాంటి చర్యలకు పాల్పడితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఫెన్సింగ్ రక్షణ కోసం ఇకపై క్రమం తప్పకుండా పెట్రోలింగ్ నిర్వహిస్తామని తెలిపారు.

## హకీంపేట్‌లో ఎడ్యుకేషన్ హబ్ పనులకు వేగం

**దుద్యాల్, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని ఎడ్యుకేషన్ హబ్ నిర్మాణ పనులను వేగవంతం చేసి, నాణ్యతలో ఎలాంటి రాజీలేకుండా నిర్ణీతగడువులో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి అధికారులను ఆదేశించారు. గురువారం హకీంపేట్‌లోని ప్రతి సైట్‌ను పరిశీలించిన ఆయన పనుల పురోగతి, నాణ్యతపై సమీక్షించారు. డిగ్రీ, ఇంజనీరింగ్, మెడికల్, నర్సింగ్, ఫిజియోథెరపీ, వెటర్నరీ కళాశాలలు, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ పనులను వారపు లక్ష్యాల మేరకు పూర్తి చేయాలని సూచించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్, ట్రైనీ కలెక్టర్ సచిన్ బస్వరాజ్ గుట్టుర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## డ్రైవర్ల ఎంపిక కోసం పోలీస్ సిబ్బందికి డ్రైవింగ్ టెస్ట్

**వికారాబాద్, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:**
జిల్లా పోలీస్ శాఖలోని ఎం.టి. సెక్షన్‌లో డ్రైవర్ల కొరకు, వాహనాల నిర్వహణ, డ్రైవింగ్ విధుల నిర్వహణను మరింత సమర్థవంతంగా చేపట్టేందుకు అర్హులైన పోలీస్ సిబ్బందిని డ్రైవర్లుగా ఎంపిక చేశారు. ఇందులో భాగంగా గురువారం జిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో డ్రైవింగ్ టెస్ట్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా అదనపు ఎస్పీ రాజేశ్ మీనా హాజరయ్యారు. ఈసందర్భంగా పోలీస్ సిబ్బందికి వాహనాల నిర్వహణ, సురక్షిత డ్రైవింగ్, ట్రాఫిక్ నిబంధనలు పాటించడం, విధినిర్వహణలో అప్రమత్తత వంటి అంశాలపై అదనపు ఎస్పీ అవగాహన కల్పించారు. పోలీస్‌శాఖలో డ్రైవర్లుగా విధులు నిర్వహించే సిబ్బంది వాహనాలను బాధ్యతాయుతంగా, నిబంధ నలకు అనుగుణంగా, సురక్షితంగానడపాలని సూచించారు. డ్రైవింగ్‌లో నైపుణ్యం, వాహనాలపై అవగాహన, రహదారి భద్రతా ప్రమాణాలను పరిగణనలోకి తీసుకుని అర్హులైన సిబ్బందిని ఎంపికచేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ డీఎస్పీ వీరేశ్, డీఎస్‌బీ ఇన్‌స్పెక్టర్ నాగార్జున, ఎంవీఐ శ్రీనివాసులు, ఆర్ఐ శ్రీశైలం, ఆర్ఐ నాగరాజు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## కలెక్టర్ కార్యాలయంలో చాకలి ఐలమ్మ వర్ధంతి

**-నివాళి అర్పించిన కలెక్టర్**

**వికారాబాద్, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:**
జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశము హాలు నందు బిసి వెల్ఫేర్




నివాళ్ళు అర్పిస్తున్న కలెక్టర్ దీపక్ తివారి

అధికారి అద్వర్యంలో ఏర్పాటు చేసిన తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దీపక్ తివారి పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, చాకలి ఐలమ్మ ధైర్యసాహసాలు, అణగారిన వర్గాల హక్కుల కోసం ఆమె చేసిన పోరాటం స్ఫూర్తిదాయకమని అన్నారు. ఆమె ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం వినాయక చవితి పండుగ సందర్భంగా బీసీ వెల్ఫేర్ శాఖా అధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాలను జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రైని కలెక్టర్ సచిన్ బస్వరాజ్ గుటుర్, డీఆర్ఓ స్వర్ణ లత, ఆర్డీఓ వాసుచంద్ర, బీసీ వెల్ఫేర్ అధికారి మాధవరెడ్డి, సోషల్ వెల్ఫేర్ అధికారి జైపాల్ రెడ్డి, డీటీడీఓ జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామ్‌కు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు

**ఆమనగల్లు, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:**
మూడు దశాబ్దాలుగా ఉపాధ్యాయ వృత్తిలో సేవలందిస్తున్న ప్రైవేటు ఉపాధ్యాయుడు అభిమళ్ళ శ్రీరామ్‌కు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు లభించింది. ఆమనగల్లు సేయింట్ సేవియర్స్ పాఠశాల కరస్పాండెంట్, ఉపాధ్యాయుడు శ్రీరామ్‌ను ఉత్తమ ఉపాధ్యాయుడు అవార్డుకు ఎంపికచేసింది. గురువారం కడ్తాల మండలకేంద్రంలో జరిగిన నియోజకవర్గ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుల ప్రధానోత్సవంలో లయన్స్‌క్లబ్ ప్రతినిధులు శ్రీరామ్‌కు జ్ఞాపిక అందజేసి శాలువాతో సత్కరించారు. ఆమనగల్లు డివిజన్ ట్రస్మ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డితోపాటు ప్రతినిధులు అభిమళ్ళ శ్రీరామ్‌కు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## బిఎల్ఓలకు శిక్షణ సదస్సు: తహసీల్దార్



కార్యక్రమంలో మాట్లాడుతున్న తహసీల్దార్

**సదాశివపేట, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:**
మున్సిపల్ కార్యాలయంలో తహసీల్దార్ హరిచంద్రప్రసాద్ బిఎల్ఓలకు శిక్షణ సదస్సు ఏర్పాటుచేయడం జరిగింది. ఈసందర్భంగా తహసీల్దార్ హరిచంద్రప్రసాద్ మాట్లాడుతూ సర్ ప్రక్రియలో భాగంగా నోటీసులు జారీ చేసినప్పుడు డాక్యుమెంట్స్ అప్లోడింగ్ ప్రక్రియలో ఎదురయ్యే సాంకేతిక సమస్యలపై బిఎల్ఓలకు క్షుణ్ణంగా వివరించారు. ప్రజలకు సర్ నోటీసులు వచ్చినా కూడా ఎటువంటి భయభ్రాంతులకు గురికావద్దని ప్రజలకు వివరించాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ కిరణ్, ఆరిఫ్, ఆర్ఐలు సాయి, మంజులత, మున్సిపల్ డబ్ల్యు ఓ.స్వామి, ట్రైనర్ మల్లేశం, బిఎల్వోలు తదితరులు పాల్గొన్నారు.

## రోస్టర్ అన్యాయంపై గళమెత్తిన కోదండరాం
**-అసెంబ్లీలో మాలల సమస్య ప్రస్తావన**



మాట్లాడుతున్న ఆరె కిశోర్

**హుస్నాబాద్ రూరల్, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:**
ఎస్సీ వర్గీకరణ అనంతరం అమల్లోకి వచ్చిన రోస్టర్ పాయింట్ల కారణంగా ఎస్సీ గ్రూప్-3లోని మాల అనుబంధ కులాలకు విద్య, ఉద్యోగ అవకాశాల్లో తీవ్ర అన్యాయం జరుగుతోందని, ఈ సమస్యపై ప్రభుత్వం తక్షణమే దృష్టి సారించి రోస్టర్ పాయింట్లను సవరించాలని శాసనమండలిలో ప్రొఫెసర్ కోదండరాం ప్రస్తావించడం పట్ల జాతీయ మాలమహానాడు హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆరె కిశోర్ హర్షంవ్యక్తంచేశారు. గురువారం హుస్నాబాద్ పట్టణకేంద్రంలో ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడుతూ మాలల గోడును శాసనమండలి వేదికగా బలంగావినిపించిన కోదండరాంకు హుస్నాబాద్ నియోజకవర్గ మాల కులస్థుల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మాలల సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు జాతీయ మాల మహానాడు గతంలో రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్ పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేసిందని గుర్తుచేశారు. రాష్ట్రంలోని 119 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ముట్టడి కార్యక్రమాలు చేపట్టి, ప్రతీ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వినతిపత్రాలు అందజేసి సమస్యను ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. అనంతరం ఉమ్మడి జిల్లా కేంద్రాల్లో సభలు, ధర్నాలు, నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రభుత్వంపై ఒత్తిడి పెంచామన్నారు. రోస్టర్ సమస్యను అసెంబ్లీ చర్చల్లోకి తీసుకురావాలనే లక్ష్యంతో సాగిన పోరాటం ఇప్పుడు శాసనమండలి వేదికగా ప్రస్తావనకు రావడం ఉద్యమకారుల పట్టుదలకు నిదర్శనమన్నారు. ఈ సమస్యను అసెంబ్లీలో ప్రస్తావించేలా కృషిచేసిన జాతీయ మాలమహానాడు ప్రధాన కార్యదర్శి బైరి రమేష్, రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్‌లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తమ సమస్యను సభలో ప్రస్తావించిన ప్రొఫెసర్ కోదండరాంకు మరోసారి కృతజ్ఞతలు తెలిపారు. త్వరలోనే రాష్ట్ర ప్రభుత్వం సరైననిర్ణయం తీసుకుని గ్రూప్-3 కులాలకు న్యాయం చేస్తుందన్న ఆశాభావాన్ని వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా ఉద్యమంలో భాగస్వాములైన ప్రతి మాల కులస్థుడికి ఆరె కిశోర్ ప్రత్యేకంగా జై భీమ్ తెలిపారు. కార్యక్రమంలో జైభీమ్ సైనికదళ్ హుస్నాబాద్ మండల అధ్యక్షుడు దుంద్ర సుమన్, మండల బాధ్యుడు ద్యాగాల సతీష్, నాయకులు గడ్డం రమేష్ పాల్గొన్నారు.

## విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమా..!?
**-బిజెవైఎం రాష్ట్ర నాయకులు కర్ణకంటి నరేష్**

**హుస్నాబాద్ రూరల్, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:**
విద్యార్థుల భవిష్యత్తుపై ప్రభుత్వానికి ఎందుకింత నిర్లక్ష్యమని బిజెవైఎం రాష్ట్రనాయకుడు కర్ణకంటి నరేష్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీశారు. విద్యార్థులకు అందాల్సిన ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్‌చేస్తూ, ప్రభుత్వం స్పందించకపోతే హుస్నాబాద్ నియోజకవర్గంలో ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. గురువారం హుస్నాబాద్‌కోర్టుకు హాజరైన సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. విద్యార్థులకు ఇవ్వాల్సిన ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదలచేయకుండా వారిచదువులను సంక్షోభంలోకినెట్టడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. విద్యార్థుల భవిష్యత్తు కంటే ప్రభుత్వానికి మరే అంశం ముఖ్యం అని నిలదీశారు. ప్రజావ్యతిరేక విధానాల కారణంగానే ప్రజలు గత ప్రభుత్వాన్ని గద్దె దించారని, అయితే అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్‌ప్రభుత్వంకూడా ప్రజలు, విద్యార్థులు, నిరుద్యోగులు, ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడంలో విఫలమవుతోందని మండిపడ్డారు. విద్యార్థుల హక్కుల సాధనకోసం అవసరమైతే ప్రభుత్వంపై మరింత ఒత్తిడి తెస్తామని స్పష్టంచేశారు. కోర్టుకు హాజరైనవారిలో బిజెవైఎం పట్టణ అధ్యక్షుడు పోలోజు రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్ రాజీనామా చేయాలి

**కొండపాక, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:**
దళిత స్పీకర్‌ను అవమానించినందుకు నిరసనగా మాజీ సిఎం, గజ్వేల్ ఎమ్మెల్యే కెసిఆర్ ఫామ్ హౌస్ వద్ద డప్పు చప్పుళ్లతో నిరసన తెలుపడానికి దళితసంఘాల నాయకులు వెళ్తే ఆప్రాంతం మైలపడ్డదంటూ పసుపు నీళ్ళు, పాలతో శుద్ధిచేయడం అనేది దళితులను అవమానిండమేనని కొండపాక మార్కెట్ కమిటీ చైర్మన్ విరుపాక శ్రీనివాస్‌రెడ్డి, కొండపాక, కుకునూరుపల్లి కాంగ్రెస్‌పార్టీ మండలాధ్యక్షులు మంచాల కనకరాములు, కందూరి ఐలయ్య మండిపడ్డారు. గురువారం వెలికట్ట క్రాస్‌రోడ్డులో, కుకునూరుపల్లిలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వారు వేరువేరుగా విలేకరులతో మాట్లాడారు. దళితగిరిజనుల ఓట్లతో గెలిచిన కెసిఆర్ కుల వివక్షతకు, అంటరానితనానికి నిలువుటద్దంగా నిలుస్తూ నిలువునా మనువాదాన్ని అవలంబిస్తున్న కెసిఆర్ రాజ్యాంగవిరుద్ధంగా వ్యవహరించినందుకు అయన నైతిక బాధ్యత వహిస్తూ ఎమ్మెల్యే పదవికి వెంటనే రాజీనామా చేయాలని వారు డిమాండ్‌చేశారు. దళితులను అవమానపరిచిన బిఆర్ఎస్ నాయకులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమాల్లో సర్పంచులు కొయ్యడ వెంకటేశం, గంగధర్, మల్లయ్య, బాబు, సిద్దులు, అరెపల్లి, శ్రీనివాస్, మంద కొమురయ్య, నాగరాజు, రాజలింగం, బిక్షపతి, నూరోద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## పిఆర్‌టియు మండల నూతన కార్యవర్గం ఎన్నిక

**కొండపాక, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:**
పిఆర్‌టియు కొండపాక మండల నూతనకార్యవర్గాన్ని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సంఘం జిల్లా అధ్యక్షుడు మల్లుగారి ఇంద్రసేనారెడ్డి, జిల్లా ప్రధానకార్యదర్శి శవిదరశర్మ ఆధ్వర్యంలో ఎన్నిక నిర్వహించామన్నారు. కొండపాక అధ్యక్షులుగా నర్రా రాంచద్రారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా మహదేవ్ రాజులను ఎన్నుకున్నామని తెలిపారు. అనంతరం నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో వారు మాట్లాడుతూ రాబోయే రెండు సంవత్సరాలకుగాను నూతన కార్యవర్గం కొనసాగుతుందన్నారు. ఈసందర్భంగా నూతన అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ జిల్లా నాయకత్వంతో ముందుకు నడుస్తు మరింత విశిష్ట సేవలను అందిస్తామని తెలిపారు.

## ఐలమ్మ స్ఫూర్తితో భూపోరాటాలు

**సదాశివపేట, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:**
వీరనారి చిట్యాల ఐలమ్మ స్ఫూర్తితో పేదల ఇళ్ల స్థలాలు, భూముల కోసం పోరాటాలు నిర్వహిస్తామని సీపీఎం జిల్లాకమిటీసభ్యుడు వి.ప్రవీణ్‌కుమార్ అన్నారు. ఐలమ్మ వర్ధంతి సందర్భంగా సదాశివపేటలోని సీపీఎం కార్యాలయంలో ఆమె చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో రమేష్‌గౌడ్, ఖయ్యూం, మన్నేష్, శ్రీనివాస్, సయ్యద్ పాల్గొన్నారు.

# ఘనంగా వీరనారి చాకలి ఐలమ్మకు నివాళి



ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న దృశ్యం



విగ్రహానికి పూలమాలలు వేస్తున్న దృశ్యం



ఐలమ్మ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం



ఐలమ్మ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం



వర్ధంతి వేడుకల్లో నాయకులు, సంఘం బాధ్యులు



నివాళులర్పిస్తున్న బిజెపి అధ్యక్షులు శంకర్‌ముదిరాజ్



కొమురవెల్లిలో నివాళులర్పిస్తున్న దృశ్యం



మాచాపూర్‌లో నివాళులర్పిస్తున్న దృశ్యం

**సదాశివపేటలో...**
**సదాశివపేట, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:**
తెలంగాణ సాయుధపోరాట యోధురాలు, పేదల హక్కుల కోసం పోరాడిన చాకలి ఐలమ్మ వర్ధంతిని గురువారం సదాశివపేటలో రజకసంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు కోదూరి అంజయ్య, చౌదరి ప్రకాష్, రజకసంఘం అధ్యక్షులు పంచాలిగాల హనుమాన్, మాజీఅధ్యక్షులు గోవర్ధన్, ప్రధాన కార్యదర్శి గార్లపల్లి అనిల్‌తో పాటు సంఘం నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

**గుమ్మడిదలలో...**
**గుమ్మడిదల, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:**
వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతిని పురస్కరించుకుని గుమ్మడిదలమండలం కనుకుంట గ్రామంలో బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. ఈసందర్భంగా చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఆమె సేవలను స్మరించుకున్నారు. కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు చింతల యాదగిరిముదిరాజ్, మున్సిపల్ అధ్యక్షుడు నర్సపల్లి రాజిరెడ్డి, జిల్లా కౌన్సిల్‌సభ్యుడు పలుకు గోవర్ధన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి సోమెల్ల యాదగిరి, ఉపాధ్యక్షుడు అందిపురం రాజు, బూత్ అధ్యక్షుడు జనార్ధన్‌రెడ్డి, మోర్చా అధ్యక్షుడు అనిల్‌రెడ్డి, శివశంకర్, సత్యనారాయణ, ఆంజనేయులు, రజకసంఘం అధ్యక్షుడు నర్సంగారి శేఖర్, నర్సంగారి మురళి, సుధాకర్, వెంకటేష్, లక్ష్మణ్, నరేష్, కృష్ణ, జనార్ధన్, అనిల్, బాను, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు. రజకసంఘం సభ్యులు, గ్రామస్థులు అధికసంఖ్యలో హాజరై వీరనారి చాకలి ఐలమ్మకు ఘననివాళులు అర్పించారు.

**జగదేవ్‌పూర్‌లో...**
**జగదేవ్‌పూర్, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:**
జగదేవ్‌పూర్ మండల పరిధిలోని వట్టిపల్లి గ్రామంలో రజకసంఘం ఆధ్వర్యంలో వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. తదనంతరం రజకసంఘం గ్రామ నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేసుకోగా, సంఘం అధ్యక్షునిగా వడ్లకొండ బిక్షపతి, ఉపాధ్యక్షునిగా కొమ్మాట ఉప్పలయ్య, కోశాధికారిగా నర్సింలు, గణేష్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో రజకసంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

**కొండపాకలో...**
**కొండపాక, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:**
కొండపాక మండలపరిధిలోని బందారం, దుద్దెడ గ్రామాల్లో చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా రజకసంఘం, సిపిఎం, సిఐటియు అధ్వర్యంలో ఆమె విగ్రహాలకు పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో రజకసంఘం రాష్ట్రనాయకుడు అధ్యక్షుడు ర్యాగల్ల దుర్గయ్య, సిఐటియు జిల్లాకార్యదర్శి అమ్ముల బాల్‌నర్సయ్య, బిజెపి జిల్లా నాయకుడు గడ్డమిది రామస్వామి, బుచ్చిగారి మల్లయ్య, బచ్చయ్య, పెద్దంకుల దేవేందర్, నర్సింలు, లక్ష్మణ్, రవి, బాలయ్య, నాగరాజు, ప్రతాప్ రెడ్డి, బాలకిషన్, కొమురయ్య, శ్రీనివాస్ పాల్గొన్నారు.

**పెద్దశంకరంపేటలో...**
**పెద్దశంకరంపేట, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:**
చాకలి ఐలమ్మ వర్ధంతిని పెద్దశంకరంపేటలో ఘనంగా నిర్వహించారు. రజకసంఘం ఆధ్వర్యంలో పట్టణ శివారులోని తిరుమలాపూర్ చెరువుకట్ట వద్ద ఉన్న చాకలి ఐలమ్మ విగ్రహానికి నాయకులు, సంఘం బాధ్యులు పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ ఎంపిపి జంగం శ్రీనివాస్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆర్ఎన్.సంతోష్‌కుమార్, సుభాష్‌గౌడ్, రజక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు చాకలి నారాయణ, మండల అధ్యక్షుడు చాకలి ప్రభు, సంఘం బాధ్యులు కిష్టయ్య, సాయి, దస్తయ్య, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

**సిద్దిపేటలో...**
**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి/కొమురవెల్లి/తొగుట/చిన్నకోడూరు/బెజ్జంకి, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:**
చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా జిల్లాలో ఆమె విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా జిల్లాకేంద్రంలోని సిరిసిల్ల రోడ్డులోగల ఆమె విగ్రహానికి బిజెపి జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్‌ముదిరాజ్ పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీనాయకులు బాసంగారి వెంటక్, జనార్ధన్, కనకరాజ్, సంతోష్, సునీల్, పవన్, యాదగిరి, మహేందర్‌రావు, కర్ణాకర్ పాల్గొన్నారు.

**కొమురవెల్లిలో...**
చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లారెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీనాయకులు రవీందర్, కృష్ణారెడ్డి, సాయిలు, బిక్షపతి, పరమేశ్వర్, శ్రీనివాస్, అంజయ్య, నవీన్, మైసయ్య తదితరులు పాల్గొన్నారు.

**తొగుటలో...**
మండల కేంద్రంలోని తొగుటలో చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆమె సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్, మార్కెట్ కమిటీ చైర్మన్, మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు, సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు, కాంగ్రెస్‌పార్టీ నాయకులు, భూనిర్వాసితులు తదితరులు పాల్గొన్నారు.

**బెజ్జంకిలో...**
చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలను మండల రజక సంఘం అధ్యక్షులు దీటి రాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఎస్ఐ తోట తిరుపతి, సర్పంచ్ బొల్లం శ్రీధర్(పెద్దన్న), దీటి రాజులు ఆమెవిగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ మహేష్, సిపిఎం మండలకార్యదర్శి శ్రీనివాస్, వార్డుసభ్యులు మహేష్, నర్సింగరావు, పరమేష్, ఎల్లయ్య, యాదవసంఘాల నాయకులు పాల్గొన్నారు. కాగా బెజ్జంకి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు లింగాల శ్రీనివాస్, రజకసంఘం ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో రమేష్, నర్సయ్య, ప్రభాకర్ యాదవ్, సాయిలు, రమేష్, మల్లేశం, ప్రశాంత్, కిషన్, రాములు, భాస్కర్, బాలయ్య, తదితరులు పాల్గొన్నారు.

**చిన్నకోడూరులో...**
మండలపరిధిలోని మాచాపూర్‌లో రజకసంఘం ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ యాట సత్యలక్ష్మి యాదగిరి, రజకసంఘం ప్రతినిధులు పురుట్ల రవి, సురేందర్, కిష్టయ్య, తిరుమల్, బాలకిషన్, ప్రశాంత్, ఎల్లయ్య, కనకయ్య, చంద్రయ్య, నాగయ్య, చెన్నయ్య, రంగయ్య, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్‌పై కల్పితాలు ఎందుకు...?



రౌండ్ టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న కేడం లింగమూర్తి

**హుస్నాబాద్ టౌన్, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:**
భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వంటి మహనీయుడి జీవితాన్ని, సిద్ధాంతాలను, సామాజిక ఉద్యమాలను సమగ్రంగా అధ్యయనం చేయకుండా ఆయన వ్యక్తిత్వంపై వ్యాఖ్యానించడం సమాజానికి ఎంతవరకు ఉపయోగకరమని పలువురు హుస్నాబాద్ నాయకులు ప్రశ్నించారు. అంబేద్కర్ ఆలోచనలను వక్రీకరించే అవకాశం ఉన్న రచనలు, వ్యాఖ్యలపై ప్రజల్లో విస్తృతచర్చ జరగాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. జనజాగృతి కళాసమితి అధ్యక్షుడు సంపత్‌కుమార్ ఆధ్వర్యంలో పట్టణంలోని రాజరాజేశ్వరి ఫంక్షన్‌హాల్‌లో కల్తీలేనినాయకుడు అంబేద్కర్ అనే అంశంపై రౌండ్ టేబుల్‌సమావేశం నిర్వహించారు. హమారాప్రసాద్ రచించిన కల్పితనాయకుడు పుస్తకంలోని కొన్ని అంశాలపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. అంబేద్కర్ జీవితచరిత్ర, సిద్ధాంతాలు, సామాజిక ఉద్యమాలపై ఆధారాలతో కూడిన చర్చ జరగాలని నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంధాలయ మాజీ చైర్మన్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కేడం లింగమూర్తి మాట్లాడుతూ హమారా ప్రసాద్‌తో తాను ఫోన్‌లో మాట్లాడినట్లు తెలిపారు. అంబేద్కర్ ఆలోచనలు, ఆయన సాగించిన సామాజిక ఉద్యమాలపై మరింత లోతుగా అధ్యయనం చేసి రచనలు చేయాలని సూచించారు. పుస్తకంలోని అంశాలపై గ్రామీణ స్థాయిలో చర్చలు నిర్వహించి ప్రజలకు వాస్తవాలను వివరించాల్సిన అవసరం ఉందన్నారు. అంబేద్కర్‌ను విమర్శించాలన్నా, సమర్థించాలన్నా చారిత్రక ఆధారాలు, ఆయన రచనలు, ప్రసంగాల ఆధారంగానే చర్చ జరగాలని స్పష్టం చేశారు. పుస్తకంలోని అంశాలపై అభ్యంతరాలు ఉంటే వాటిని ఆధారాలతో ప్రజల ముందుంచి బహిరంగ చర్చకు రావాలని సూచించారు. రౌండ్‌టేబుల్ సమావేశంలో సీనియర్ నాయకులు వెన్న రాజు, సాయన్న, మల్లేశం, చంద్రమోళి, సావుల రాజమౌళి, రవీందర్‌గౌడ్, థామస్, కొమరయ్య, బాలు, ఆరె కిషోర్, అశోక్, చంద్రయ్య, సుదర్శన చారి, సత్యనారాయణ, సుమన్, సతీష్, రమేష్, కనకరాజు, ప్రవీణ్ కుమార్, రమేష్, మహేందర్, అనిల్‌గౌడ్, శ్రీదేవి, వైష్ణవి, పృథ్వి తదితరులు పాల్గొన్నారు.

## గౌరవెల్లి డ్యాంను పరిశీలించిన అధికారులు



గౌరవెల్లి డ్యాంను అధికారులు పరిశీలిస్తున్న దృశ్యం

**అక్కన్నపేట, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:**
అక్కన్నపేట మండలం గౌరవెల్లి డ్యాంను గురువారం ఇరిగేషన్ శాఖ ఈఈ రాములునాయక్, హుస్నాబాద్ మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున పరిశీలించారు. డ్యాం నుంచి హుస్నాబాద్ పట్టణానికి తాగునీరు సరఫరాచేసే ప్రతిపాదన నేపథ్యంలో నీటి తరలింపుమార్గం, సాంకేతిక అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. డ్యాం పూర్తయ్యే నాటికి హుస్నాబాద్‌కు తాగునీరు అందించేలా చర్యలు చేపడుతున్నట్లు అధికారులు తెలిపారు.

## ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శిగా గడ్డం వెంకటేష్

**జగదేవ్‌పూర్, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:**
జగదేవ్‌పూర్ మండలపరిధిలోని చాట్లపల్లి గ్రామానికి చెందిన గడ్డం వెంకటేష్‌ను గురువారం హైదరాబాద్‌లో జరిగిన ఎమ్మార్పీఎస్ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు మేడి పాపన్న, రాష్ట్ర అధ్యక్షుడు కేదాస్ మోహన్, రాష్ట్రనాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలోని మాదిగలసమస్యల పరిష్కారానికి కృషిచేస్తూ, వారికి అండగా ఉంటానని పేర్కొన్నారు. తనకు రాష్ట్ర కార్యదర్శి బాధ్యతలు అప్పగించినందుకు పూర్తిస్థాయిలో పనిచేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ జిల్లాల ఎమ్మార్పీఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దళితులను అవమానిస్తే ఊరుకునేదిలేదు



అంబేద్కర్ చౌరస్తాలో మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

**జగదేవ్‌పూర్, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:**
దళితులను అవమానపరిస్తే చూస్తూ ఊరుకోమని జగదేవ్‌పూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంపల్లి కరుణాకర్, పీర్లపల్లి దళిత సర్పంచ్ కటికల ఓంప్రకాష్‌లు అన్నారు. గురువారం మండలకేంద్రమైన జగదేవ్‌పూర్‌లో అంబేద్కర్ చౌరస్తా వద్ద మీడియా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి, గజ్వేల్ ఎమ్మెల్యే కెసిఆర్ ఫాంహౌస్‌ను ముట్టడించేందుకు కాంగ్రెస్ నాయకులు, ఎస్సీసెల్ విభాగం నాయకులు డప్పులతో వెళ్లడంతో అక్కడ బిఆర్ఎస్ నాయకులు పసుపు నీళ్లతో శుద్ధీకరణ చేస్తూ సోషల్ మీడియాలో పెట్టడం జరిగిందని, ఇది పూర్తిగా దళితులను అంటరానివారిగా అవమానపర్చడమేనని అన్నారు. ఇది బిఆర్ఎస్ నాయకుల అహంకారానికి నిదర్శనమని, యావత్ తెలంగాణ దళితులందరికీ బిఆర్ఎస్ నాయకులు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అంతకు ముందు దళిత నాయకులు, కాంగ్రెస్ నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్‌రెడ్డి, మాజీ మండలపార్టీ అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇమ్మడి శివలక్ష్మి జహంగీర్, వివిధ గ్రామాల సర్పంచులు పద్మారావు, కాంగ్రెస్‌నాయకులు దాసు, గాల్‌రెడ్డి, వెంకటస్వామి, మల్లికార్జున్‌రెడ్డి, దళిత కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు అంతకపేట విద్యార్థి




రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థి దృశ్యం

**అక్కన్నపేట, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:**
అక్కన్నపేట మండలం అంతకపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 10వ తరగతి విద్యార్థి జాగిరి ఉమేష్ రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపికయ్యాడు. ఈ నెల 11నుంచి 13వరకు మంచిర్యాల జిల్లా బెల్లంపల్లిలో జరిగే 11వ రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ సాఫ్ట్‌బాల్ పోటీల్లో ఉమేష్ పాల్గొంటాడని పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు ఓంప్రకాష్‌రెడ్డి తెలిపారు. జిల్లాస్థాయిలో ప్రతిభ కనబర్చి రాష్ట్రస్థాయికి ఎంపికైన ఉమేష్‌ను ప్రధానోపాధ్యాయుడు భదావత్ చంద్రశేఖర్, గ్రామ సర్పంచ్ కోయెడ సృజన్ కుమార్, అమ్మ ఆదర్శపాఠశాల కమిటీసభ్యులు, ఉపాధ్యాయులు తదితరులు అభినందించారు.

## విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలి
**-మున్సిపల్ చైర్మన్ ఎస్ కృష్ణారెడ్డి**

**జోగిపేట, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:**
విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని అందోలు జోగిపేట మున్సిపల్ చైర్మన్ ఎస్.కృష్ణారెడ్డి అన్నారు. జిల్లా పరిషత్ హై స్కూల్ గ్రౌండ్లో మండల స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ పోటీలను ఆయన మార్కెట్ కమిటీ చైర్మన్ ఎం జగన్ మోహన్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కేవలం చదువుకే పరిమితం కాకుండా క్రీడలలోనూ ఆసక్తి కనబరచాలని తెలిపారు. క్రీడల వల్ల విద్యార్థుల్లో శారీరక దారుఢ్యం పెరగటంతో పాటు మానసికోల్లాసం కలుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ స్కూల్ గేమ్ ఫెడరేషన్ పోటీల వల్ల విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడాకారులను వెలికి తీయడానికి దోహదపడతాయని అన్నారు. అంతకుముందు జ్యోతి ప్రజ్వలన చేసి ఈ క్రీడలను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మార్క్‌ఫెడ్ డైరెక్టర్ ఎస్ జగన్ మోహన్ రెడ్డి, వైస్ చైర్మన్ చిట్టిబాబు, మాజీ చైర్మన్ గూడెం మల్లయ్య, మండల విద్యాధికారి కృష్ణ, పీఈటీలు వివిధ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మానవ అక్రమరవాణాపై అవగాహన




సమావేశంలో అవగాహన కల్పిస్తున్న దృశ్యం

**కొల్చారం, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:**
మానవ అక్రమ రవాణా (హ్యూమన్ ట్రాఫికింగ్) పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని పోలీస్ అధికారులు సూచించారు. కొల్చారం మండలపరిధిలోని రంగంపేట జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో గురువారం మెదక్ జిల్లా పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో పదోతరగతి విద్యార్థులకు (యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్) ద్వారా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా మానవ అక్రమరవాణా వల్ల కలిగే ప్రమాదాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. బాలబాలికలభద్రతకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్సై రామచందర్, కానిస్టేబుల్ చిట్టిబాబు, పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు శ్రీధర్‌రెడ్డి, ఉపాధ్యాయులు ప్రభాకర్, ఓంప్రకాష్, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## పట్టణకాంగ్రెస్ ప్రధానకార్యదర్శి పారునంది రాఘవేందర్

**సదాశివపేట, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:**
పట్టణానికి చెందిన పారునంది రాఘవేందర్ కాంగ్రెస్‌పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శిగా నియమితులయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో కాంగ్రెస్‌పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తామన్నారు. ఇంతటి బాధ్యతలను అప్పగించిన డీసీసీ అధ్యక్షురాలు నిర్మలాజగ్గారెడ్డి, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, పురపాలక సంఘం చైర్‌పర్సన్, వైస్‌చైర్‌పర్సన్, కౌన్సిలర్లు, పార్టీ నాయకులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు.

## బిఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్ట్



బిఆర్ఎస్ నాయకులను ముందస్తుగా అరెస్టు చేసిన దృశ్యం

**సిర్గాపూర్, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:**
బిఆర్ఎస్ పార్టీ అధిష్టానం పిలుపు మేరకు చలో అసెంబ్లికి తరలివెళ్లనున్న బిఆర్ఎస్ నేతలను పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేసి పోలీసు ఠాణాకు తరలించారు. సాయంత్రం స్వంత పూచీ కచ్చుపై బిఆర్ఎస్ నాయకులను పోలీసులు వదిలేశారు.

## వీరనారి ఐలమ్మ ఆశయాలను కొనసాగించాలి



విగ్రహానికి పూలమాలలు వేస్తున్న దృశ్యం

**అమీన్‌పూర్, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:**
వీరనారి చిట్యాల ఐలమ్మ ఆశయాలను కొనసాగించాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యురాలు నాయిని లలిత అన్నారు. ఐలమ్మ సందర్భంగా పార్టీ ఆధ్వర్యంలో అమీన్పూర్ మండలంలోని బీరంగూడ మండే మార్కెట్‌లో ఉన్న ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు పాండురంగారెడ్డి, జార్జ్ నర్సింహారెడ్డి, వీరస్వామి, శ్రీనివాస్ రెడ్డి, జిలాని, సునీత సిఐటియు, మహిళా సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.